వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 125 విశాఖపట్నం, 24 ఫిబ్రవరి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఔషధ రంగంలో భారత్ అద్వితీయ ప్రగతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఔషధ రంగంలో భారత్ అద్వితీయమైన ప్రగతి సాధిస్తోందని అమెరికాలోని ఎఫ్‌డిఏ డ్రగ్ క్వాలిటీ డివిజన్ డైరెక్టర్ డాక్టర్ కార్మిలో రోసా అన్నారు. గురువారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ-యువిఎస్ ఎఫ్‌డిఏ సంయుక్తంగా నిర్వహించిన 'కరెంట్ గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్' రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన ఔషధాల తయారీకి నిరంతరం కృషి జరగాలన్నారు. మరింత మెరుగైన, నాణ్యమైన తయారీ విధానాలను అనుసరించడం ఎంతో అవసరమన్నారు. చట్టాలను అవసరమైన మార్పులుచేసుకుని అమలు చేయడం జరుగుతోందన్నారు. రెగ్యులేటర్లకు సైతం అనేక సవాళ్లు ఎదురవుతున్నాయన్నారు. సురక్షితమైన, నాణ్యమైన ఔషధ, ఆహార ఉత్పత్తులను అమెరికాకు అందించే దిశగా ఎఫ్‌డిఏ పనిచేస్తున్న విధానం వివరించారు. ఔషధ తయారీ, అనుమతులు, వినియోగం వరకు వివిధ దశల్లో అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన కల్పించారు. ఔషధ తయారీలో నియమావళిని క్షుణ్ణంగా పరిశ్రమలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఔషధ పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంపై తమకు ఆసక్తి ఉందనని నాణ్యమైన ఔషధాలను పద్ధతిగా చూడటం తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఎఫ్‌డిఏ నియమావళిని ఖచ్చితంగా ఔషధ తయారీ పరిశ్రమలు అనుసరించాల్సిందేనని స్పష్టంచేసారు.

ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్పెషలిస్ట్(డ్రగ్స్) యువిఎస్ ఎఫ్‌డిఏ ఇండియా గ్రెగరీ స్మిత్ మాట్లాడుతూ ప్రజారోగ్యమే ఎఫ్‌డిఏ పరమావధిగా నిలుస్తుందన్నారు. అత్యుత్తమ ప్రమాణాలతో ఔషధాలు, ఆహార ఉత్పత్తుల తయారీకి అవసరమైన మార్గదర్శకం, పర్యవేక్షణ, టెస్టింగ్, రెగ్యులేటరీ తదితర సేవలు అందిస్తామన్నారు. తాము విభిన్న పరిశ్రమలతో అనుసంధానం చేస్తూ పనిచేస్తున్నామన్నారు. గ్లోబలైజేషన్ ఫలితంగా ప్రపంచం మరింత అనుసంధానం అయిందన్నారు. వినియోగదారులు నేడు తమకు నచ్చిన బ్రాండ్ ఔషధాలను పొందే అవకాశం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎఫ్‌డిఏ భారత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అమెరికా దిగుమతి చేసుకునే రొయ్యల్లో 40 శాతం రొయ్యలు భారత్ నుంచి వస్తున్నాయన్నారు..2021 నాటికి భారత్‌లో 331 సంస్థలు ఎఫ్‌డిఐ గుర్తింపు కలిగి ఔషధాల తయారీ జరుగుతోందన్నారు. ఎఫ్‌డిఏ తనిఖీలలో పలు ఉల్లంఘనలు గుర్తించడం జరుగుతోందన్నారు.

ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన ఔషధాలను అందించడానికి దార్శనికతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో ప్రత్యేకంగా ఔషధ సంబంధ అంశాలపై స్టార్టప్ సెంటర్‌ను నెలకొల్పడం జరుగుతోందన్నారు.అదే విధంగా డివిఆర్‌ఎల్, ఏపి ఫుడ్ సొసైటీ సహకారంతో ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన ఆ హబ్, నాస్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్న విధానం వివరించారు. గత రెండు సంవత్సరాల కాలంలో 18 చెయిర్ ప్రొఫెసర్స్ సాధించామని, మెడికల్ జెనిటిక్స్ రంగంలో ఆర్‌డబ్ల్యుఎల్‌తో కలసి పనిచేస్తున్నామన్నారు. నేడు వర్సిటీలో 54 దేశాల నుంచి వెయ్యి మందికిపైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో సీనియర్

(మిగతా 2లో)

ప్రపంచ పెట్టు బడుల సదస్సు నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మార్చి 3,4 తేదీలలో జిల్లాలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు.

గురువారం ఉదయం గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు నిర్వహించే ఆంధ్రాయూనివర్సిటి గ్రౌండును నగర పోలీసు కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ పి.రాజాబాబులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిద దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరౌతారని, వారికి ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం స్థానిక ఉడా పార్కు ప్రక్కన గల ఎం .జి.ఎం పార్కును అక్కడ జరుగుతున్న పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ, జి.వి.ఎం .సి, అధికారులు పాల్గొన్నారు.

మహా వారాహి అవతారంలో చండీ మాత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కురుక్షేత్ర వేదికగా విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో కొనసాగుతున్న శ్రీ లక్ష చండీ మహాయజ్ఞం విజయవంతంగా కొనసాగుతోంది. యజ్ఞభూమిలో గురువారం చండీ మాత మహా వారాహి అవతారంలో దర్శనమిచ్చింది. మరోపక్క యజ్ఞంలో 13వ రోజు చండీ మాతను అరాధిస్తూ 6912 పారాయణ హోమాలు నిర్వహించారు. యజ్ఞంతో పాటు ఒకే సమయంలో సప్తశతీ పారాయణ కూడా చేపట్టారు. విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి, గుంతిమాత యజ్ఞాన్ని

(మిగతా 2లో)

నగర సుందరీకరణ పనులకు ప్రాధాన్యత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మార్చి నెలలో జరగబోయే రెండు సదస్సులకు నగరంలో చేపడుతున్న సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖ ఎన్‌ఏడి జంక్షన్ నుండి మురళీ నగర్ జంక్షన్ జాతీయ రహదారి వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతాలను తెలిపే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రహదారి సుందరీకరణ పనులు క్రున్నంగా పరిశీలించేందుకు నడక మార్గంలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టామన్నారు. రహదారికి ఇరువైపుల, సెంట్రల్ మీడియంలోను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని, చెట్లు, ఎలెక్ట్రికల్ పోల్సు, గోడలకు ఉన్న ప్రకటనల బోర్డులు, కేబుల్ వైర్లు, పోస్టర్లను తొలగించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. బస్ స్టాప్లను ఆధునీకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, గ్రీన్ బెల్ట్ లో ఉన్న మొక్కలకి బ్లై కలర్ వేయమని ఆదేశించారు. ప్రతి రోడ్డు క్రాసింగ్ వద్ద జీబ్రా లైన్స్ వేసి స్టడీ లైటింగ్ లు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఖాళీగా ఉన్న పోలీస్ చెక్ పోస్ట్ ల గురుంచి పోలీస్ వారితో మాట్లాడి అవసరం ఉన్నదో లేదో కనుక్కొని అవసరం లేనియెడల వాటిని కూడా సెంట్రల్ మీడియన్ నుంచి తొలగించవలసినదిగా ఆదేశించారు. రోడ్డు ప్రక్కన గోడలు, నడక దారుల మరమ్మత్తులు చేపట్టి ఆకర్షణీయమైన రంగులు వేయడంతో పాటుగా పచ్చదనం పెంపొందించే విదంగా చర్యలు

(మిగతా 2లో)

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో కన్నా

ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ ఇవాళ చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. భారీగా తరలివచ్చిన అనుచరులతో కలిసి కన్నా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

టీడీపీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణ సీనియర్ నేత, మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ ఇవాళ టీడీపీలో చేరారు. మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయానికి భారీగా అనుచరులతో తరలివచ్చిన కన్నా.. ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బీజేపీ నుంచి భారీగా అనుచరులు, నేతలు టీడీపీలో చేరారు. బీజేపీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో పార్టీకి గుడ్ బై చెప్పిన కన్నా.. వచ్చే ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకుని టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు.

కన్నా చేరికపై చంద్రబాబు టీడీపీలోకి కన్నా లక్ష్మీనారాయణ రాక శుభపరిణామని చంద్రబాబు తెలిపారు. ఆయన్ను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కన్నాను పలు హోదాల్లో తాను చూశానని, ఎన్‌ఎస్ఈయూలో నాయకుడిగా చేరి అంచెలంచెలుగా ఎదిగారని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో కన్నాకు ఓ ప్రత్యేకస్థానం ఉందని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆయనదన్నారు. 2004-2014 వరకూ ముగ్గురు ముఖ్యమంత్రుల దగ్గర కన్నా కేబినెట్ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. సిద్ధాంత పరంగా పనిచేసిన నాయకుడు కన్నా అని ప్రశంసించారు.

రాజకీయాల్లో హుందాగా, నిబద్ధతతో పనిచేసిన నాయకుడన్నారు. రాజకీయాల్లో తానూ కన్నాతో విభేదించానని, కానీ వ్యక్తిగతంగా కాదన్నారు.

టీడీపీలోకి అందుకే చేరానన్న కన్నా.. తాను చంద్రబాబుతో మొదటి నుంచి పోరాటం చేసిన వ్యక్తి అని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. చాలా మందికి టీడీపీలో ఊపిరాడకుండేదనే

(మిగతా 2లో)

28న వి.జె.ఎఫ్ ప్రోత్సాహక పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలోని జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కళారంగ ప్రోత్సాహక పోటీలను నిర్వహిస్తున్నట్లు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు.

గురువారం డాబా గార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో మార్చ్ 7 న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలు వివరాలు వెల్లడించారు. వాట్సాప్ సాధనం ద్వారా ఈనెల 28వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట నుంచి నాలుగు గంటలు సమయంలో నగరంలోని జర్నలిస్టు సోదరుల శ్రీమతి లేదా కుమార్తెలు మాత్రమే తమ ఎంట్రీలను పంపచచ్చునని శ్రీను బాబు తెలిపారు... గీతాలాపన రంగవల్లులు విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయని శ్రీనుబాబు తెలిపారు. గీతాలాపన పోటీలో 10 నుంచి 15 సంవత్సరాలు లోపు వారిని జూనియర్స్ గాను పదహారేళ్లు పైబడిన వారిని సీనియర్స్ గానూ పరిగణించబడుతుందని తెలిపారు. ఏదైనా చిత్రాల్లోని సాంప్రదాయ గీతాలను ఎంపిక చేసుకుని కేవలం రెండు నిమిషాలు నిడివిగల వీడియోను వాట్సాప్ కు పైన పేర్కొన్న సమయంలో మాత్రమే పంపవలసి ఉంటుంది. జర్నలిస్టు వివరాలను తెలియజేస్తూ పంపవలసి ఉంటుంది. న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన పదిమందికి ఏడవ తేదీన వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సత్కరించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా రంగవల్లుల పోటీలో ఒక తెల్లని పేపరుపై రంగులతో రంగవల్లులను వేసి వాటిని ఫోటో తీసి వాట్స్‌అప్ ద్వారా పైన పేర్కొన్న సమయం తేదీలో పంపించవలసి ఉంటుందనీ తెలియచేశారు. అయితే ఈ పోటీలో అవసరమైతే ఎంపికైన పదిమంది ఫైనల్స్ పోటీలో కూడా పాల్గొనాల్సి ఉంటుందన్నారు. .వివరాలకు పోటీల కోఆర్డినేటర్ ఆర్. నాగరాజు పట్నాయక్ గానీ పి .వరలక్ష్మిని గాని సంప్రదించవచ్చని తెలిపారు. రెండు పోటీల్లో కూడా పాల్గొనేవారు తప్పనిసరిగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులై ఉండాలి. జూనియర్స్ తప్పనిసరిగా వయసును ధ్రువీకరించే పత్రాన్ని జోడించాలి. పాటల పోటీలు ఎంట్రీలను మహిళా ప్రభుత్వ కళాశాల టీచర్ నంబర్ డాక్టర్ కె వి.వేణి ఫోన్ నంబర్ 939 3114901... రంగవల్లులు ఎంట్రీ లకు సంబంధించి విజేఎఫ్ కార్యవర్గ సభ్యురాలు పి. వరలక్ష్మి నంబర్ 9059308958 లలో సంప్ర దించాలి అని కోరారు.. ఈ కార్యక్రమంలో విజేఎఫ్ కార్య దర్శి దాడి రవి కుమార్, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, కార్య వర్గ సభ్యులు ఇరోతి ఈశ్వర రావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, డి. గిరిబాబు, శేఖర మంత్రి తదితరులు పాల్గొన్నారు.

పలువురు నేరస్థులను అరెస్టు చేసిన నగర పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారిని ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 22న ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌డిపిఎస్ యాక్టర్ నందు ఒక కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి నాలుగు కేజిల గంజాయి స్వాధీనం చేసుకున్నారు

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ పీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 317 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 87 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలపై దాడులు నిర్వహించి రెండు కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి 2.62 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు, అనుమానిత ప్రదేశాలు మరియు షాపులను తనిఖీ చేశారు,నగరంలో పలు ప్రాంతాలలో ఫిర్యాదులు కొరకు సెబ్ టోల్ ఫ్రీ 14500 నంబరును తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 86 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 29 కేసులు నమోదు చేయబడ్డాయి. ఆటో వైలేషన్ కేసులు 23, ఆర్.టి.సి బస్ వైలేషన్ కేసులు 04 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 778 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 257 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ఔషధ రంగంలో భారత్ అద్వితీయ ప్రగతి

పాలసీ అడ్వైజర్ బ్రూక్ హిగ్గిన్స్, సీనియర్ ఫార్మసూటికల్ ఎసెసర్ అదితి కాకూర్,కంజ్యూమర్ సేఫ్టీ ఆఫీసర్ సలీమ్ అక్తర్, ఓఆర్ఎల్ నేషనల్ ఎక్స్‌పర్ట్ జోన్ మెలెంజ్ ,అమెరికాకు చెందిన వయాట్రిస్ గ్లోబల్ క్వాలిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేవ పురాణం, ఏయూ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, అంతర్జాతీయవ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు ప్రసంగించారు. సదస్సుకు 50కిపైగా ఫార్మ రంగ పరిశ్రమలకు చెందిన 340 మంది ప్రతినిధులు ప్రత్యక్షంగా, ఫార్మ రంగ నిపుణులు, నిర్వాహకులు, పరిశోధకులు, విద్యార్థులు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

మహా వారాహి అవతారంలో చండీ మాత

పర్యవేక్షించగా, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామివారు కురుక్షేత్ర సమీపంలోని పంచకుల ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి చండీమాత ఆలయంలో పూజలు నిర్వహించారు. యజ్ఞం నిర్వహ్నుంగా కొనసాగుతోందని, పరిపూర్ణమయ్యేలా నిర్వాహకులకు శక్తిని ప్రసాదించాలని చండీమాతను ప్రార్థించారు. అలాగే పంచకుల ప్రాంతంలోని కాళికా మందిరాన్ని, మానసాదేవి మందిరాన్ని కూడా సందర్శించి కురుక్షేత్ర చేరుకున్నారు.

నగర సుందరీకరణ పనులకు ప్రాధాన్యత

చేపట్టామన్నారు.

జి-20 సదస్సుకు ఇరవై దేశాల ప్రతినిధులు రానున్న నేపథ్యంలో సదస్సులు జరిగే సమయంలో పారిశుద్ధ్య కార్మికులను ఆయా ప్రాంతాలలో వుంచి రోడ్డును నిరంతరం శుభ్రంగా వుంచే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, డిడి(హార్టికల్చర్) ఎం దామోదర రావు, జోనల్ కమిషనర్లు మల్లయ్య నాయుడు, ఆర్ జి వి కృష్ణ, పర్యవేక్షక ఇంజినీర్లు వేణుగోపాల రావు, రామ్మోహన్ రావు, డిసిపి సంజయ్, ఎసిపి, ఎఎంఓహెచ్, కార్యనిర్వాహక ఇంజినీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో కన్నా

అనుమానాలు కూడా రావొచ్చన్నారు. చంద్రబాబు చెప్పినట్లు రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతోందని, రాక్షస క్రీడను ఈ రాష్ట్రం నుంచి పారద్రోలాలంటే ప్రజాస్వామ్యవాదులంతా కలిసిరావాల్సిన అవసరముందని తెలిపారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి, తండ్రిని మరిపిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి, రాష్ట్ర సంపదంతా కేంద్రీకృతంగా చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నాడని జగన్ పై కన్నా విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో పేద బడుగు వర్గాల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమం అంటే చాక్లెట్ ఇచ్చేది కాదన్నారు. ప్రజలకు చాక్లెట్లు పంచే పేరుతో వేల కోట్ల అప్పులు తెస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక అమరావతిని రాజధానిగా కొనసాగిస్తానని అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. అభివృద్ధి చెందిన విశాఖ దోచుకోవడానికి రెడీగా ఉంటుందనే రాజధాని చేస్తున్నారన్నారు.ఏపీ అభివృద్ధి, భవిష్యత్, రాజధాని అమరావతిని దృష్టిలో పెట్టుకుని టీడీపీలో చేరుతున్నట్లు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

పలువురు నేరస్థులను అరెస్టు చేసిన నగర పోలీసులు

వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బండో బస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సురక్షితమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

రసాయన విపత్తులను ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్

విశాఖపట్నం/అమరావతి, (విశాఖ సమాచారమ్): జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో ఆఫ్ సైట్ ఫ్యాక్టరీస్,6 జిల్లాల్లో ఆన్ సైట్ ఫ్యాక్టరీలలో కెమికల్ ఎమర్జన్సీ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు.

విశాఖపట్నంలోని ఈస్ట్ ఇండియా HPCL మాక్ ఎక్సర్సైజ్ నుండి ఎన్డిఎంఎ ప్రతినిధి బ్రిగేడ్ బివిస్ తకర్,రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి డా.బి.ఆర్ అంబేద్కర్,డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.ఎస్.సి వర్మ ఈ మాక్ ఎక్సర్సైజ్ను పర్యవేక్షించారు.దీనిలోరెవెన్యూ,పోలీస్, ఆరోగ్య,రవాణా శాఖ,ఎన్జీఆర్ఎఫ్,ఎన్జీఆర్ఎఫ్ విభాగాలతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్డిఎంఎ ప్రతినిధి బ్రిగేడ్ బివిస్ తకర్ మాట్లాడుతూ ఈ మాక్ఎక్సర్సైజ్ వల్ల కెమికల్ డిజాస్టర్స్ జరిగినప్పుడు ఏవిధంగా పరిశ్రమల యజమాన్యం,జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా సత్వరం తీసుకోవాల్సిన చర్యల తోపాటు లోటుపాట్లు గురించి అధికారులకు అవగాహన కలుగుతుందని తెలిపారు.

రాష్ట్ర విపత్తుల నిరవహణ సంస్థ ఎండి డా.బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ సహజ, మానవ నిర్మిత విపత్తుల తోపాటు కెమికల్ డిజాస్టర్స్ పై విపత్తుల సంస్థ దృష్టి సారించిందని చెప్పారు.ఇందుకు గాను ముందస్తు అవగాహన కార్యక్రమాలు,జాగ్రత్త చర్యలతోపాటు ప్రణాళికలు రూపొందించడం వలన రసాయనిక ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ మాక్ఎక్సర్సైజ్ ద్వారా కెమికల్ డిజాస్టర్స్ సంభవించినప్పుడు ప్రమాదస్థాయిని,తీవ్రతను తగ్గించడానికి దోహదపడుతుందని చెప్పారు.అధికారులతో పాటు ప్రజలకు కూడా ఎక్కడైనా కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే స్థానికంగా అప్రమత్తతో ఉండి,అధికారులకు,సహాయక బృందాలకు సహకరించడం వంటి వాటిపట్ల అవగాహన కలుగుతుందన్నారు.భవిష్యత్తులో వరదలు,తుపానులు మీద కూడ మాక్ డ్రిల్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని డా.బిఆర్ అంబేద్కర్ తెలిపారు.

ఈమాక్ ఎక్సర్సైజ్లో భాగంగా ఫ్యాక్టరీల్లో రసాయనిక ప్రమాదం జరిగితే ఎలా ప్రతి స్పందించి చర్యలు తీసుకుంటారో ప్రత్యక్షంగా చూపించారు.ఫైర్ సిబ్బంది వచ్చి ఫ్యాక్టరీలోని మంటలు ఆర్పడం,ఫ్యాక్టరీ సిబ్బందిని ఎన్డిఆర్ఎఫ్,ఎస్డిఆర్ఎఫ్ బృందాలు రక్షించడం,స్థానిక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం,మెడికల్ క్యాంపులు నిర్వహించడం,త్రాగునీరు మరియు ఇతర వనతులు ప్రత్యక్షంగా ఏర్పాటు చేయడం జరిగింది.

మాక్ఎక్సర్సైజ్ జరిగిన 11 జిల్లాల్లో ఆఫ్ సైట్స్ఫ్యాక్టరీస్,6 జిల్లాల వివరాలు:

కెమికల్ డిజాస్టర్స్ మీద మాక్ఎక్సర్సైజ్ జరిగిన 11 జిల్లాల్లోని ఆఫ్ సైట్ ఫ్యాక్టరీస్ వివరాలు

Sl.No.Name of the District Name of the factory where ME is planned.

1.శ్రీకాకుళం NACL ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆరినమక్కివలస (గ్రా),ఎచ్చెర్ల (మం), శ్రీకాకుళం (జిల్లా)

2.విశాఖపట్నం ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్, బెర్త్‌నెల్, EXIM పార్క్, నావల్ బేస్, విశాఖపట్నం

3. కాకినాడ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, వాకలపూడి, కాకినాడ రూరల్ (మం), కాకినాడ (జిల్లా).

4. ఏలూరుపైప్లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (PIL), మార్టుపూడి గ్రామం, నూజివీడు మండలం, ఏలూరు

5. ఎన్టీఆర్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ POL బెర్త్‌నెల్, కట్టుబడిపాలెం, కొండపల్లి, ఎన్టీఆర్(జిల్లా).

6. ప్రకాశం M/s. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఒంగోలు డిపో

7. తిరుపతి కలపైన్ కోటెడ్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నూరు (గ్రా), గూడూరు (మం), తిరుపతి (జిల్లా).

8. చిత్తూరు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, చిత్తూరు బెర్త్‌నెల్, గుడియాతం రోడ్, యాదమరి (మం), చిత్తూరు (జిల్లా).

9. వైఎస్సార్ IOCL బాట్లింగ్ ప్లాంట్, కడప

10. కర్నూలు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, LPG బాట్లింగ్ యూనిట్, లక్ష్మీపురం, కర్నూలు

11. అనంతపురం HPCL (LPG ప్లాంట్),వడియంపేట (వి),బుక్కరాయ (మం), అనంతపురం(జిల్లా).

కెమికల్ డిజాస్టర్స్ మీదఆన్ సైట్ లో మాక్ఎక్సర్సైజ్ జరుగినజిల్లాలు (06)

Sl.No.Name of the District

1. పశ్చిమ గోదావరి, 2. నంధ్యాల, 3. SPSR నెల్లూరు, 4. అనకాపల్లి, 5. శ్రీ సత్యసాయి, 6. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ.

మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా నాగూర్ బాబు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): అల్లూరి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షునిగా చింతపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బాబు నియమితులయ్యారు. వైకాపా అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షుల నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకాలలో మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షునిగా షేక్ నాగూర్ బాబు నియమితులు కావడం పట్ల జిల్లాలో, ముఖ్యంగా చింతపల్లిలో ముస్లిం మైనారిటీ లలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అల్లూరి జిల్లాగా ఆవిర్భవించిన పాడేరు నియోజకవర్గంలో చింతపల్లి కి చెందిన నాగూర్ బాబును గుర్తించి ఈ పదవిని కేటాయించడం సంతోషకరంగా ఉందని చింతపల్లి మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ వాజిద్ వలి, చింతపల్లి ముస్లిం కమిటీ సభ్యులు ఆయన నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పత్రికా ముఖంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఏయూ ఫార్మాహబ్‌ను సందర్శించిన ఎఫ్‌డీసీ డైరెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమెరికాలోని ఎఫ్‌డిఏ డ్రగ్ క్వాలిటీ డివిజన్ డైరెక్టర్ డాక్టర్ కార్మిలో రోసా నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ఏయూని సందర్శించింది. గురువారం ఏయూలో జరిగిన సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన ఆయన ఏయూలో నూతనంగా ఏర్పాటుపుతున్న ఫార్మ హబ్ భవనాన్ని సందర్శించారు. ఇక్కడ ఏర్పాటుపుతున్న ఫార్మ టెస్టింగ్ ఇంఫ్రాబేసిస్, స్టార్టప్ కేంద్రాల విశేషాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా వివరించారు. అనంతరం ఏయూ ఫార్మశీ కళాశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏయూ ప్రాంగణంలో కలియదిరుగుతూ ఏయూ సాధిస్తున్న ప్రగతిని ఎఫ్‌డిఏ డైరెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఏయూ పరిపాలనా భవనంలో అతిథులను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు.

25న ప్రత్యేక వైద్య శిబిరం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఉద్దానం ప్రాంతాన్ని ఎన్నో ఏళ్ళుగా పట్టిపీడిస్తున్న కిడ్నీ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రభుత్వాలతో పాటు సామాజిక, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా జడ్జి ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్దానం ప్రాంత ప్రజలు అందరూ విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే కిడ్నీ వ్యాధిని గుర్తిస్తే కొంత వరకు మరణాల రేటు నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సామాజిక, మానవతా దృక్పథంతో శ్రీకాకుళం జిల్లా న్యాయ వ్యవస్థ అంతా కలిసికట్టుగా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు పెద్దఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇంత వరకు జిల్లా న్యాయ స్థానం ఆధ్వర్యంలో 3 మండలాల్లో 3 వైద్య శిబిరాలు, మూడు న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేశామని, తద్వారా మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ఉద్దానం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మానవతా వాదులంతా ముందుకు వచ్చి ఉద్దానానికి పూర్వవైభవం వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఉద్దానం ప్రాంతంలో ఉన్న వారంతా విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని, కిడ్నీ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు అందరూ వైద్యులు సూచించిన మందులు విధిగా వాడాలని ఆయన సూచించారు. ఈ నెల 25న సోంపేట మండలం బట్టికలూరు, హరిపురం గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ రెండు గ్రామాలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వైద్య పరీక్షలే కాకుండా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

మార్చి 18న ప్రత్యేక లోక్ అదాలత్

మార్చి 18న మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా చెప్పారు. ఇందులో కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు. భార్య భర్తలు తమ సమస్యలు పరిష్కరించుకొని కుటుంబంతో సంతోషంగా జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఇందుకు న్యాయవాదులు, కక్షిదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలో పరిశ్రమల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని.. విపత్తు నిర్వహణ ప్రణాళికల అమల్లో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతమైనట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. గురువారం ఉదయం కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కోరమాండల్ కంపెనీలో రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎస్డీఎంఎ) ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో రసాయన విపత్తు ఆప్సైట్, ఆన్ సైట్ మాక్ డ్రిల్ జరిగింది. ఉదయం 8.30 గంటలకు నిర్వహణ సిబ్బంది సైపులైన్లో అమ్మోనియా లీకేజిని గుర్తించినప్పటి నుంచి ఉదయం 11.30 గంటలకు జిల్లా కలెక్టర్ క్లియర్ సిగ్నల్ ఇచ్చేంత వరకు మధ్యలో మూడు గంటల వ్యవధిలో కంట్రోల్ రూం నుంచి ట్యాంక్ అవుట్లెట్ వాల్వ్, పంప్సు వేరు చేయడం, అత్యవసర సర్వీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకోవడం, నిరంతరం నీటిని వెదజమ్మడం, జిల్లా కలెక్టర్ విభిన్న శాఖల అధికారులను అప్రమత్తం చేయడం, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు డీపీఆర్వో సమాచారం అందించడం, హార్బర్ పేట ప్రజలను పునరావాస కేంద్రాలకు, ఆసుపత్రులకు తరలించడం, ఎన్డిఆర్ఎఫ్ బృందం చేరుకొని లీకేజిని పూర్తిగా ఆపడం తదితర ఘటనలు చోటుచేసుకున్నాయి.

మాక్డ్రిల్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మీడియాతో మాట్లాడారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్డీఎంఎ), ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎస్డీఎంఎ) మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశ్రమల్లో మాక్డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాకినాడలో అతిపెద్ద పరిశ్రమ అయిన కోరమాండల్ కంపెనీలో విపత్తు నిర్వహణ, ఫ్యాక్టరీస్, రెవెన్యూ, పోలీస్, కాలుష్య నియంత్రణ, పురపాలక, వైద్య ఆరోగ్యం తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి మాక్డ్రిల్లు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కంపెనీ కార్యకలాపాల కోసం నాలుగు ట్యాంకుల్లో 24 వేల మెట్రిక్ టన్నుల వరకు అమ్మోనియా ఉంటుందని.. ఒకవేళ ప్రమాదవశాత్తు అమ్మోనియా లీకైతే యుద్ధప్రాతిపదికన తీసుకోవాల్సిన భద్రత, విపత్తు నిర్వహణ చర్యలపై డ్రిల్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఎన్డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్ విభాగాల అధికారులు కూడా ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీకి తూర్పున ఉన్న హార్బర్ పేట నుంచి 220 మందిని పునరావాస శిబిరాలకు, ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్డ్రిల్ నిర్వహించేందుకు రెండు వారాల ముందు నుంచి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఏటా పరిశ్రమలు మాక్ డ్రిల్స్ నిర్వహించాల్సి ఉంటుందని.. పది హజార్డస్ కంపెనీలతో పాటు ఇతర కంపెనీల్లో ఈ ఏడాది మార్చి చివరినాటికి మాక్ డ్రిల్సు పూర్తిచేయనున్నట్లు వివరించారు. మాక్ డ్రిల్స్ సందర్భంగా పరిశీలకులు గుర్తించిన లోపాలను ఆయా కంపెనీలకు పంపి.. భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించేలా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. తాజాగా కోరమాండల్ కంపెనీలో నిర్వహించిన మాక్ డ్రిల్ గుర్తించిన అంశాలను, భద్రతా పరికరాలు, అలారం తదితరాలకు సంబంధించి మెరుగుపరచుకోవాల్సిన ప్రమాణాలపై లిఖిత పూర్వక సిఫారుసులు చేయనున్నట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్స్ భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఎస్వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, సీఆర్పీఎఫ్ కమాండెంట్ జహీద్ ఖాన్, ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మొహమ్మద్ అస్లాం, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, ప్లాంట్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్రావు, డీఎఫ్వో సురేంద్ర అనంద్, డీపీఆర్వో పి.రవి, కాలుష్య నియంత్రణ శాఖ ఈఈ అశోక్ కుమార్, డీఎంహెచ్వో డా. ఎం.శాంతిప్రభ, కాకినాడ గ్రామీణ తహసీల్దార్ మురార్జీ, కోరమాండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 24-02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : శు. పంచమి తె. 05.30
నక్షత్రం : రేవతి ఉ. 08.30
వర్జ్యం : తె. 03.56 ల 05.30 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

వివేకానందరెడ్డి హత్య కేసులో దోషులు ఎవరో తేల్చేసిన సీబీఐ ?

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుపై హైకోర్టులో సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో సంచలన విషయాలు బయటపడ్డాయి. '' వివేకా హత్య రోజు నిందితులందరూ భాస్కరరెడ్డి ఇంట్లోనే ఉన్నారు. వివేకా మృతి సమాచారం కృష్ణారెడ్డి ద్వారా రాకముందే అవినాష్‌రెడ్డికి హత్య గురించి ముందే తెలుసు. ఘటనాస్థలిలో సాక్ష్యాలను చెరిపివేయడంలో కూడా అవినాష్‌రెడ్డి పాత్ర ఉంది. ఈ హత్య కేసులో నిందితులు సునీల్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దస్తగిరి.. ఉదయం 5:20 నిమిషాలకు భాస్కరరెడ్డి ఇంట్లో ఉన్నారు. వీరి ముగ్గురి ప్రమేయంలో బయటకి రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు'' అని పేర్కొంది.ఇక నిందితుడు శివశంకర్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి చాలా జాగ్రత్తలు తీసుకున్నారని పేర్కొంది. వివేక మృతి విషయాన్ని తెలుసుకొని అవినాష్‌రెడ్డితో పాటు శివశంకర్‌రెడ్డి, గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి ఏపీ, రాఘవరెడ్డి ఏపీ ఘటనా స్థలానికి చేరుకున్నారని, బెడ్రూమ్‌లో రక్తపు మడుగులో పడి ఉన్న వివేకాను చూసి గుండెపాటుతో మరణించారని స్థానిక నేత శశికళకు సమాచారమిచ్చారని సీబీఐ వెల్లడించింది. ఆ తర్వాత అవినాష్‌రెడ్డి తన సెల్‌ఫోన్ నుంచి రెండు నెంబర్లకు కాల్ చేసి వివేకా మృతిపై సమాచారం అందించారని సీబీఐ తెలిపింది.దీనికోసం ఏపీ రాఘవరెడ్డి ఫోన్ కూడా ఉపయోగించినట్లు గుర్తించారు. వివేకాపై భారీగా రక్తపు మరకలు, గాయాలు స్పష్టంగా చూసినప్పటికీ ఘటనాస్థలానికి త్వరగా రావాలని సీఐని అవినాష్‌రెడ్డి కోరలేదు. వివేకా గుండెపోటు, తీవ్ర రక్తపు వాంతులు కావడంతోనే సహజంగా మరణించారంటూ డ్రామా క్రియేట్ చేశారు. వివేకా హత్య రూపకల్పనను కావాలనే అవినాష్‌రెడ్డి దాచిపెట్టినట్లు గుర్తించం. కుట్రపూరితంగా గుండెపోటు కథనాన్ని అల్లారని కౌంటర్‌లో సీబీఐ పేర్కొంది.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 24-02-2023

మానవుని దశలు

స్థిరంగా ఉండకుండా సంచరించే ఇంద్రియాలను మనస్సు అనుసరిస్తుంది. బలమైన గాలి... నీటిలో ప్రయాణిస్తున్న నావను... దాని దిశ నుంచి పక్కకు నెట్టేస్తున్నట్టు... ఇంద్రియాల మీద కేంద్రీకృతమైన మనస్సు మనిషిని వివేకం నుంచి దూరం చేస్తుంది. గాలి మన కోరికలకు ప్రతీక. కోరికలు మన బుద్ధిని, ఇంద్రియాలను నడిపిస్తాయి, వివేకాన్ని (నావను) అనిశ్చితంగా చేస్తాయి'' అని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు చెప్పాడు.

పూర్వులు మానవ జీవితాన్ని నాలుగు దశలుగా విభజించారు. అవి బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్యాసం. ఈ విభజన కేవలం వయసు మీదనే కాదు, జీవన గాఢత మీద కూడా ఆధారపడి ఉంటుంది. మొదటి దశలో... కొన్ని మౌలిక నైపుణ్యాలతో పాటు మనిషి ఎదగడం, సైద్ధాంతికమైన విజ్ఞానాన్ని సంపాదించడం, శారీరకమైన దారుఢ్యాన్ని పొందడం లాంటివి ఉంటాయి. రెండో దశలో కుటుంబం, వృత్తి ఉద్యోగాలు, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం, ఆస్తులను, జ్ఞాపకాలను పోగుచేసుకోవడం, జీవితంలోని వివిధ కోణాలను తెలుసుకోవడం, గెలుపు లేదా ఓటమి ఎదురైనా అభిరుచులను, ఆకాంక్షలను కొనసాగించడం ద్వారా జీవితానుభవాలను పొందడం లాంటివి ఉంటాయి. ఈ క్రమంలో, విజ్ఞానం, నైపుణ్యం, జీవితానుభవాల సమ్మేళనాన్ని మనిషి పొందగలడు. అవి జ్ఞానోత్పత్తికి మూలం అవుతాయి.

అక్కడి నుంచి మూడో దశలోకి మారడం దానంతట అదిగా జరగదు. మహాభారతంలోని ఒక కథ ప్రకారం... యయాతి మహారాజు తన విలాసాలను వదిలిపెట్టలేకపోవడంతో... అతని పరివర్తనకు వెయ్యి సంవత్సరాలు పట్టింది. ఆసక్తికరమేమిటంటే, అతని జీవితంలోని ఈ అదనపు సంవత్సరాలు... అతని కొడుకు తన యౌవనాన్ని ధారపొయ్యడం వల్ల వచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో... పైన శ్రీకృష్ణుడు చేసిన ఉపదేశం... మూడో దశ అయిన వానప్రస్థానికి మారడానికి మనకు ఉపకరిస్తుంది. ఈ మూడో దశలో, గతంలో మనకు ఉన్న కోరికలు ఎంత పిచ్చివో, అసంబద్ధమైనవో, మన ఊహలు ఎంత అసంగతమైనవో తెలుసుకుంటాం. తీరిన, తీరని కోరికలు రెండూ ఒకే విధమైన విపత్కర పరిణామాలు కలిగి ఉంటాయని గ్రహిస్తాం. ఆ అవగాహన మనల్ని కోరికల నుంచి మెల్లగా దూరం చేస్తుంది. ఈ గ్రహింపు కలిగిన వ్యక్తి ఆఖరి దశ అయిన సన్న్యాసిగా మారడానికి సిద్ధంగా ఉంటాడు. ఆ దశలో అహంకారం, కర్తృత్వం లాంటి భావనలు దూరమవుతాయి, జరుగుతున్న పరిణామాలకు మనిషి సాక్షిగా మాత్రమే ఉంటాడు.

'ఇంద్రియాల నుంచి గ్రహించడం' అనే మొదటి దశ నుంచి 'ఇంద్రియాల నుంచి స్వతంత్రంగా ఉండడం' అనే స్థితికి పరివర్తన చెందడమే ఈ నాలుగో దశ. ఈ స్థితికి చేరి... ''ఇంద్రియార్థాల నుంచి ఇంద్రియాలను సంపూర్ణంగా నిగ్రహించిన వ్యక్తి ఆధ్యాత్మిక జ్ఞానంలో స్థిరంగా ఉంటాడు'' అని శ్రీకృష్ణుడు వివరించాడు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) ప్రకటన నెం. eT-BR-WAT-01-2023, తేదీ. 21.02.2023

పని పేరు: ఆస్సెంబుల్ డీమెంటర్ కాంబినేరు (స్ట్రాట్స్), వాల్‌లోని వాల్ న్యూయ పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/బ్రిడ్జెలు/వాల్టేరు & సీనియర్ సెక్షన్ ఇంజనీరు/బ్రిడ్జెలు/విజయనగరం వాల్ పరిధిలోని మెయిన్ లైనుపై బలాసా-విశాఖపట్నం-దువ్వాడ స్టేషన్లు మధ్యన 2022-2023 సంవత్సర కాలంలో బ్రిడ్ స్లీపర్ గిర్డర్ వంతెనలు యొక్క త్రూ మెయింటెంస్.

సుమారు పని విలువ: ₹ 65,31,742.98, బయానా: ₹ 1,30,600/-,

(2) ప్రకటన నెం. eT-BR-WAT-02-2023, తేదీ. 21.02.2023

పని పేరు: ఆస్సెంబుల్ డీమెంటర్ కాంబినేరు (స్ట్రాట్స్), వాల్‌లోని వాల్ న్యూయ పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/బ్రిడ్జెలు/అరకు వాల్ పరిధిలోని KK లైను నందు కొత్తవలస-బుద్ధిగరా స్టేషన్లు మధ్యన బిగ్ స్పాన్ గిర్డర్ వంతెనలకి 2022-2023 సంవత్సర కాలంనకు త్రూ మెయింటెంస్.

సుమారు పని విలువ: ₹ 78,22,363.44, బయానా: ₹ 1,56,500/-,

పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు (రెండు చిందర్లకు).

టెండరు బిడ్‌నిచ్చు తేదీ మరియు సమయం: 16.03.2023లో 1330 గంటలు (రెండు గంటల్ల 30నిం) ఇందుకు సంబంధించిన మాన్యువల్ అర్హత ఇ-టెండర్లకు సంబంధించిన వివరాలు / కొటేషన్ / స్పెక్స్ లేదా స్టేషనరీ తదుపరి సంస్థ కొటేషన్ మొదలైనవి అందుబాటులో వుంచబడ్డవి. అంగీకరించబడ్డ బిడ్ బిడ్డర్ మాన్యువల్ అర్హత సాధించాలనుకునేవారు వివరాలకు మరియు బిడ్ డాక్యుమెంట్ కొరకు దయచేసి సందర్శించగలరు. ఫైల్ ఇ-టెండరును సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లకోసం పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభ్యమౌతుంది.

గమనిక: పత్రికలేమి మరియుకారణం ఈ టెండరు సంబంధించి ఏవైన సందేహాలుంటే ఇ-మెయిల్ ద్వారా తేదీకి 10 (పది) రోజుల ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సందేహిరుచుచున్నాము.

దేవిదాస్ చీఫ్ మేనేజర్ (కాంట్రాక్ట్స్), వాల్తేరు

PR-1033/N/22-23

లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారికి హెచ్చరిక

నరసన్నపేట, (విశాఖ సమాచారమ్): గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994 ప్రకారం ప్రభుత్వం లేదా ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు గురువారం నరసన్నపేట సామాజిక ఆసుపత్రి మీ సందర్శించి గర్భవతులకు జరుగుతున్న స్కానింగ్ వివరములు మరియు రికార్డులను పరిశీలించారు. అక్కడ ఉన్న గర్భిణీ స్త్రీలతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారి స్కానింగ్ లకు సంబంధించి ఫారం ఎఫ్ ను ప్రతి నెల 20 తేదీలోగా అప్లైన్ చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పంపించాలని సూచించారు. అదేవిధంగా స్కానింగ్ రికార్డులో రిమార్క్స్ కాలమునందు స్కానింగ్ చేసే వైద్యుల యొక్క సంతకం తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

PCPNDT యాక్ట్-94 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రుజువైతే వారికి రెండు నుండి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు మొదటి తప్పిదానికి జైలు శిక్ష జరిమానా, రెండవసారి తప్పిదానికి వైద్యుల యొక్క మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కామయ్య బంధను కబ్జాదారుల చెర నుంచి కాపాడాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 337లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి కామయ్య బంధను కబ్జాదారుల చెర నుంచి కాపాడాలని సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సింగం డిమాండ్ చేశారు. వివిధ వార్తా పత్రికల్లో కామయ్య బంధపై కథనాలు వస్తున్న నేపథ్యంలో గురువారం ఆయన మాట్లాడారు. సుమారు 13.57 ఎకరాల విస్తీర్ణం కలిగిన కామయ్య బందలో ఒక ఎకరా భూమిని కబ్జాదారులు ఆక్రమించి అమ్మకాలు చేస్తున్న ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందిందని తెలిపారు. దీనికి సంబంధించి వివిధ పత్రికలో కథనాలు కూడా వెలువడ్డాయని అన్నారు. న్యాయస్థానం ఈ భూమిని 2007లో ప్రభుత్వ భూమిగా గుర్తించి తీర్పు కూడా వెలువరించింది, అయినా ఆక్రమణదారులు రెచ్చిపోతు అమ్మకాలు చేస్తున్నారని మండిపడ్డారు. కావున కామయ్య బంధ కబ్జాదారుల చెర నుంచి కాపాడి పేదలకు గాని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గాని వినియోగించాలని కోరారు. పాలకొండ మండల కార్యదర్శి బి.వెంకటరమణ, అజ్జరాపు దాము, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణే మా లక్ష్యం : డాక్టర్. బాబిక్ పంచల్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టం, హనుమంతువాక ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశాలోని తమ వ్యవస్థ కేంద్రాలన్నింటిలో రెటినోపతి ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ కోసం అపరిణత శిశువులను నిర్వహించడం ద్వారా నవజాత శిశువులలో నివారించగల అంధత్వాన్ని నివారించడంలో ఒక ప్రధాన మైలురాయిని అధిగమించింది. ఆర్వో పి ఒక అంధత్వ కంటి వ్యాధి 21వ శతాబ్దపు ఉద్భవిస్తున్న మహమ్మారి ప్రసన్న లేదీ కంటే ముందుగా లేదా తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు అరోపి వచ్చే ప్రమాదం ఉన్నదని డాక్టర్. బాబిక్ పంచల్, అధిపతి జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం ఎల్వి ప్రసాద్ నేత్రవైద్యన సంస్థ మైలురాయిని సాధించిన గుర్తుగా అపురూపమైన ప్రత్యేక అట్లా ఎల్విపిఐ అట్లాస్ ఆఫ్ ట్రీట్‌మెంట్ ఆఫ్ ప్రీ మెచ్యూరిటీ అండ్ అదర్ డియు నేతల్ రెటినాల్ డి జ ఔస్ ప్రారంభించింది. ఇది వైద్యులు పరిశోధకులు ఆరోగ్య సంరక్షణ సిబ్బంది విధాన రూపకర్తలకు ఒక ఉపయోగకరమైన మార్గదర్శిని కూడా ఆయన పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకి సమానమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం గ్రామాల నుంచి నగరాల వరకు సమాజంలో ఉన్న అన్ని వర్గాలను ఎల్.వి ప్ర ఈ ఐ ద్వారా శ్రేణుల నేత్ర ఆరోగ్య పిరమిడ్ నమూనా ఉన్నతమైన న్యాణ్యత గల సమగ్రమైన నివారణ చికిత్స పునరావాసం నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నదని ఇది మూడు కోట్ల నలభై ఒక లక్షలు పైగా ప్రజలకు సేవ చేసిందని అవసరమైన సంరక్షణ క్లిష్టంతో సంబంధం లేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం అని అన్నారు.

ఘనంగా ముగిసిన విజయ దుర్గా దేవి జాతర

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు హనుమంత వాక దరి, విజయ దుర్గ కాలనీలో కొలువైవున్న విజయ దుర్గా దేవి జాతర మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పులి వేషాలు, నేల వేషాలు తప్పెడి గుళ్ళు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతరకు శివారు గ్రామాలైన హనుమంతువాక, సంజయ్ గాంధీ కాలనీ, పెదగదిలి చిన గ దిలి, తోట గరువు తదితర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధ్యక్షులు ఎన్ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ డి. వి. ఎల్. ఎన్ స్వామి, కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.

ఎస్.డి.జి లక్ష్యాలు సాధించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (ఎస్ డి జ)ను అధిగమించే దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అన్నారు. గురువారం పట్టణంలోని గిరిజన సామాజిక భవనంలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై కొమరాడ, కె.ఆర్.బి.పురం, మాదలంగి, గరుగుబిల్లి, జియ్యమ్మ వలస, దుడ్డికలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎ ఎన్ ఎమ్ లకు నిర్వహించిన సమీక్ష సమావేశం లో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణీలు, ఐదు సం.లోపు పిల్లలు, కిశోర బాలికలలో రక్తహీనత నివారణపై దృష్టి సారించాలని సూచించారు. చిన్నారులో పౌష్టికాహారం లోపం, ఎదుగుదల లోపం ఉన్నవారిని గుర్తించి వీటిని అదిగిగమించాలని ఆయన పేర్కొన్నారు. రక్త హీనత, పౌష్టిక ఆహారం లోపాలు అధిగమించినపుడు ఎస్ డి జ లక్ష్యాలను సాధించగలమని సూచించారు. గర్భిణీ లను త్వరగా గుర్తించి నమోదు చేయడం , వెంటనే అవసరమైన పరీక్షలు చేసి హై రిస్క్ గర్భిణీ లను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. రక్త హీనత నివారణకు కొత్తగా సూచించిన మందులను షెడ్యూల్ ప్రకారం వేసుకునేలా చూడటం , అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకోవడం , ప్రసవానికి ముందు గానే బర్త్ ప్లానింగ్ చేసి నిర్దేశించిన రిఫరల్ ఆసుపత్రిలో చేర్పించడం మొదలగు అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఐదు సం.లోపు పిల్లల్లో క్రమం తప్పకుండా ఐరన్ సిరప్ లను వేయడం, సామ్, మామ్, స్టంటెడ్ గ్రోత్ పిల్లలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.వది నుండి పందొమ్మిది సం. ల బాలికల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి , రక్తహీనత ను గుర్తించాలని , బరన్ మాత్రలు వేయించడం , పోషకాహారం పై అవగాహన కల్పించడం , యుక్త వయస్సు వివాహాల వల్ల కలిగే అనారోగ్య సూచన ల పై అవగాహన కల్పించడం చేయాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ , ఎస్ సి డి సర్వే , లెప్రసీ సర్వే , కీజనల్ వ్యాధులు మొదలగు కార్యక్రమాలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి. జగన్మోహనరావు , ఎపిడిమియాలజిస్ట్ నవీన్ కుమార్ , ప్రోగ్రాం అధికారి వినోద్ , డిపిఒ లీలారాణి , సిబ్బంది శంకర్ , మణిమాల పాల్గొన్నారు.

SREI

SREI EQUIPMENT FINANCE LIMITED

CIN : U70101WB2006PLC109898

(A Company under Corporate Insolvency Resolution Process by an order dated October, 8,2021 passed by Hon'ble NCLT Kolkata)

Head Office: Plot no. Y-10. Block EP, Sector-V, Salt Lake City, Kolkata-700091

Registered Office: Vishwakarma 86C, Topsia Road (South), Kolkata-700046

Email:sefl@srei.com Website:www.srei.com

స్థిర ఆస్తుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 రూల్ 8 (6) మరియు రూల్ 9 (1) సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము స్థిర ఆస్తుల యొక్క, ఈ చేలం అమ్మకం ప్రకటన.

ఇందు మూలంగా యూనో ప్రజాబాహుళ్ళానికి, ప్రత్యేకంగా రుణగ్రహీతలకు, బహిరంగంగా తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన స్థిరాస్తులు ఇనగ (క్రెయి ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ ('ఎస్ఆరఈఎల్') వారికి తాకట్టు పెట్టబడినవి/ స్వాధీనం చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన శ్రేయి వారికి ఉణగ్రహీత మంది అనగ వారి వివరములు కింద ఈయబడినవి. అధీకృత అధికారి వారిచే స్వాధీనం చేసుకొనబడి వారి అధీనంలో ఉన్న ఆస్తులు 'ఎక్కడ ఉన్నది అలా' మరియు 'అక్కడ ఏమి ఉన్నదో అది' మరియు 'ఎటువంటి ఫునరావృదరం లేని పద్ధతిలో (నో రికోర్స్ బేసిస్) లను 29 మార్చి 2023న కేటిన (రెండుకే ఉన్న బకాయిలు మిగులు వసూలు చేసుకొను నిమిత్తం అధీకృత అధికారి వారిచే విక్రయించబడును. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

రుణ గ్రహీత/ తనఖా దారు పేరు	డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తము	ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తనఖా చించబడిన ఆస్తుల వివరములు	రిజర్వు ధర / ధరావత్తు
దక్కన్ క్రానికల్ రాజమండ్రి ప్రైవేట్ లిమిటెడ్ లోన్ అకౌంట్ 128808	రూ. 12,26,31,826/- (పన్నెండు కోట్ల ఐదవ్ల ఆరు లక్షల ముప్పై ఒకవేల ఎనిమిదవ వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి, 15 జనవరి, 2021 తేదీ నాటికి బకాయలు మరియు వడ్డీతో సహా పూర్తి చెల్లింపు లోకి లిక్విడేటింగ్ సెంటరు 128808 తేదీ : 21 మార్చి 2017 ప్రకారం లబుకి ఖర్చులు, అంతిమ చెల్లింపు వరకు ఖర్చులు అదనంగా.	తేదీ : 29.03.2023 సమయం : గం. 12.30 పిఎం నుండి గం. 1.30 పిఎం వరకు ఎక్స్‌టెన్షన్ లు పొడిగింపులు ఐదు నిముషములకు ఒకసారి	సర్వే నెం. 1/ఎ1/ఎ1- భాగము మరియు సర్వే నెం. ఎ1/ఎ1-భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్టం పరిధిలోని చిరువాడలో అన్ని నిర్మాణములతో సహా మరియు భూమిపై అనుబంధంగా శాశ్వతంగా చేయబడిన కట్టడములు, ప్రస్తుతము మరియు భవిష్యత్తులో వినియోగించుకోగల ఉమ్మడి ప్రాంతములతోను, సౌకర్యములతోను అనుబంధంగా ఉన్న వ్యవసాయములతో సహా గల 435 చదరపు గజములలో భాగము (దిగువ తెలిపిన విధంగా) మొత్తం భూ భాగము. సరిహద్దులతో కూడిన భూమి యొక్క వివరణాత్మక వివరములు దిగువ విధంగా యుండును : ఎ) సర్వే నెం. 1/ఎ1/ఎ1-భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్టం పరిధిలోని చిరువాడలో గల 53 చదరపు గజములు (44.314 చదరపు మీటర్లు)కు సమానం : తూర్పు : ఫ్రెడ్ దాబిన్ ఆనంతరం గల ఇతరుల భూమి. దక్షిణం : శ్రీమతి దాట్ల సరస్వతి మరియు అప్పారావుల భూమి పడమర : ఎస్ఎంఎస్ రహదారి ఉత్తరం : శ్రీమతి దాట్ల సరస్వతి గారి భూమి. కొలతలు : తూర్పు : 28 అడుగులు (8.53 మీటర్లు) దక్షిణం : 15 అడుగులు (4.57 మీటర్లు) పడమర : 28 అడుగులు (8.53 మీటర్లు) ఉత్తరం : 19 అడుగులు (5.79 మీటర్లు). బి) సర్వే నెం. 1ఎ1/ఎ1- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్టం పరిధిలోని చిరువాడలో గల ఉమ్మడి యొక్క భాగము 200 చదరపు గజములు (167.226 చదరపు మీటర్లు)కు సమానం : తూర్పు : శ్రీమన్నారాయణ గృహము. దక్షిణం : డెక్కన్ క్రానికల్ రాజమండ్రి ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలము., పడమర : ట్రైన్., ఉత్తరం : అంతుల్లా శ్రీమతి గారి మిగిలిన భూమి. కొలతలు : తూర్పు : 18 అడుగుల 6 అంగుళాలు (5.63 మీటర్లు) దక్షిణం : 95 అడుగులు (28.95 మీటర్లు) పడమర : 18 అడుగుల 9 అంగుళాలు (5.71 మీటర్లు) ఉత్తరం : 98 అడుగుల 4 అంగుళాలు (29.57 మీటర్లు). సి) సర్వే నెం. 1ఎ1/ఎ1- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్టం పరిధిలోని చిరువాడలో గల భూమి యొక్క భాగము అనగా 182 చదరపు గజములు (152.175 చదరపు మీటర్లు)కు సమానం : తూర్పు : శ్రీమన్నారాయణ గృహము., దక్షిణం : డెక్కన్ క్రానికల్ రాజమండ్రి ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలము., పడమర : ఎస్ఎంఎస్ 5 రోడ్డు. ఉత్తరం : పి.సత్యే మరియు ఆర్. సూర్యనారాయణ గార్ల ఆలోసి భవనము. కొలతలు : తూర్పు : 17 అడుగుల 6 అంగుళాలు (5.33 మీటర్లు) దక్షిణం : 96 అడుగుల 12 అంగుళాలు (29.29 మీటర్లు) పడమర : 15 అడుగుల 3 అంగుళాలు (4.64 మీటర్లు) ఉత్తరం : 104 అడుగులు (31.69 మీటర్లు).	రిజర్వు ధర : రూ. 2,87,50,000/- (రెండు కోట్ల ఎనభై ఏడు లక్షల యాభైవేల రూపాయలు మాత్రము) ధరావత్తు : రూ. 28,75,000/- (జరవై ఎనిమిది లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమ్) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తము.. రూ. 1,00,000/-
బిడ్ సమర్పణ తేదీ మరియు సమయం :			మంబర్వు అదివారంలో మినహాయిస్తే 27.02.2023 నుండి 28.02.2023 వరకు మధ్యాహ్నం 1:00 నుండి 3:30 వి. వరకు	
బిడ్ ఓపెనింగు చదవ తేదీ మరియు సమయం :			29 మార్చి 2023, శాయంత్రం 5.00 గం. లకు	
సంప్రదించవలసిన వ్యక్తి వివరములు మరియు మొబైల్ నెంబర్లు			ఎం. చంద్రశేఖర్ రావు (9849660605)	

అమ్మకం యొక్క పూర్తి వివరములు, షరతులు కొరకు వెబ్‌సైట్ నందు పాందువలచబడిన లింక్ https://sarfaesi.auctiontiger.net/EPROC/ and www.srei.com లాన్లా తెలుసుకొనవచ్చును.

చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన రూల్ 8(6)/ రూల్ 9(1)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద సర్వేషాయిన చట్టం ప్రకారం చదువుము

ఈ ప్రకటనకు రూల్ 8(6) మరియు రూల్ 9(1) లో సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సర్వేషాయిన రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు/లు పైన తెలిపిన రుణము యొక్క నోటీసూగా పరిగణించగలరు. మరియు పైన తెలిపిన తేదీ నాడు ఈ-వేలం ప్రకటన యొక్క హోర్డింగ్‌లో కూడా తెలుసుకొనగలరు.

తేదీ : 24-02-2023

ప్రదేశము : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ఎం. చంద్రశేఖర్ రావు

అధీకృత అధికారి

సెల్: 9849660605

Email id : chandrashekar.rao@srei.com

నిద్ర పట్టనివారికి నిద్రని కలిగించు సులభ ఔషధ యోగము

ఒక ఇనుప పాత్రలో 100 గ్రాముల స్వచ్ఛమైన నువ్వుల నూనెని తీసుకుని బాగా మరిగించాలి . దాని యందు 10 గ్రాముల ముద్ద కర్పూరం పొడి చేసి నువ్వులనూనె లో కలిపి బాగా కలిసేంత వరకు తిప్పి పొయ్యి మీద నుంచి క్రిందికి దింపి చల్లారాక ఒక బాటిల్ నందు నిలువ చేసుకుని ప్రతిరోజూ రాత్రిపూట ఆ నూనెతో అరికాళ్లకు మర్దన చేసుకొనుచున్న సుఖవంతమైన నిద్రపట్టును .

పైన చెప్పిన యోగముతో పాటు రాత్రి సమయములో ఆహారం తీసుకొనిన అర్ధగంట తరువాత అశ్వగంధ చూర్ణమును ఒక స్పూన్ మోతాదులో (3 గ్రా) గోరువెచ్చని పాలలో కలిపి తీసుకొనుచున్న త్వరగా నిద్రపట్టును .

మరిన్ని సులభ ఆయుర్వేద చిట్కాలు మరియు ఆయుర్వేద ఔషధాల వివరణాత్మకమైన సమాచారం కొరకు రచించిన గ్రంథములు చదవగలరు .

నేను రాసిన " ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు " మరియు " ఆయుర్వేద మూలికా రహస్యాలు " రెండు గ్రంథాలలో ఎన్నో రహస్య చిట్కాలు , మా కుటుంబపరంగా గత 250 సంవత్సరాల నుంచి మా పెద్దవారు మాకు అందించిన ఎంతో అనుభవసారాన్ని ఈ గ్రంథాలలో అందరి అర్థం అయ్యే విధంగా సామాన్య భాషలో వివరించాను. ఇంట్లో ఉండి మరియు అందుబాటులో ఉన్న వాటితోనే పెద్ద పెద్ద రోగాలు నయం చేసుకునే విధంగా అత్యంత సులభయోగాలు మన ప్రాచీన భారతీయులు రచించిన చెట్లను బట్టి భూమిలో నీటిని కనుక్కునే విధానాలు , వృక్షాలకు ఆయుర్వేద మూలికల ఉపయోగించి దిగుబడి పెంచే వృక్షాయుర్వేద చిట్కాలు , రైతులకు ఉపయోగపడే విధంగా ఏయే నక్షత్రాలలో పంటలు వేస్తే ఫలితాలు ఎక్కువుగా ఉంటాయో తిథి, నక్షత్ర, వారాలతో సహా ఇవ్వడం జరిగింది. ఆయుర్వేదం నేర్చుకోవాలి అనుకునేవారికి ఇది మంచి దిక్సూచిలా ఉపయోగపడును.

నా మూడొవ గ్రంథము నందు 50 రకాల మొక్కల గురించి అత్యంత విపులంగా ఇవ్వడం జరిగింది . ఈ మొక్కలన్నియు ప్రతి ఒక్కరికి తెలిసినవి మరియు మన ఇంట చుట్టుపక్కల ఉన్నటువంటివే . ఈ గ్రంథములలో మీకు లభ్యమయ్యే సమాచారం మరే గ్రంథములలో లభ్యం అవ్వదని చెప్పగలను . మొక్కలను సులభముగా గుర్తించుటకు రంగుల చిత్రములు కూడా ఇవ్వడం జరిగినది . ఏయే జబ్బులకు ఎటువంటి ఆహారపదార్థాలు తీసుకోవలెనో , తీసుకోకూడదో కూడా సంపూర్ణముగా మీకు ఇందులో లభ్యం అగును . ఔషధాలు మరియు తీసుకోవాల్సిన ఆహారవిహారాలు ఒకేచగర లభ్యం అగును .

ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు గ్రంథము 288 పేజీలతో ఉండును . దీని విలువ 400 రూపాయలు , ఆయుర్వేద మూలికా రహస్యాలు గ్రంథము 384 పేజీలతో ఉండి 500 రూపాయలు , సర్వమూలికా చింతామణి గ్రంథము 352 పేజీలతో ఉండును . దీని విలువ 550 రూపాయలు . అందరికి అర్థమయ్యేలా సులభ బాషలో ఉండును. గ్రాంథిక భాష ఉపయోగించలేదు.

కాళహస్తి వేంకటేశ్వరరావు, అనువంశిక ఆయుర్వేద వైద్యులు
సెల్: 9885030034

గృహ నిర్మాణాలపై హౌసింగ్ ఎండీ సమీక్ష

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గృహ నిర్మాణాల లక్ష్య సాధన పరమావధిగా పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.లక్ష్మీశా ఇంజనీరింగ్ సహాయకులకు ఉద్భోధించారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు విచ్చేసిన మేనేజింగ్ డైరెక్టర్ గురు వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహ నిర్మాణం, ఇంజనీరింగ్ సహాయకులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణలో ఇంజినీరింగ్ సహాయకుల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్రంలో చారిత్రాత్మక కార్యక్రమం జరుగుతోందని, అందులో భాగస్వాములుగా ఉండటం అదృష్టమని ఆయన పేర్కొన్నారు. పేదల గృహ నిర్మాణంలో ఇంజినీరింగ్ సహాయకుల పాత్ర ఉండటం గొప్పగా భావిస్తూ వారికి ఇళ్లు కట్టిస్తున్నామనే సంతృప్తి పొందాలని ఆయన చెప్పారు. ఉద్యోగంలో మరువరాని ఘట్టంగా నిలుస్తుందని, అభిరుచి (పేషన్)తో పని చేయాలని ప్రేరణ కల్పించారు. అభిరుచి ఉంటే పనులు కష్టసాధ్యం కాదని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో అధిక సంఖ్యలో సిబ్బంది ఉన్నారని, పేదలకు గృహ నిర్మాణం జరిగి వారికి అందించాలని అన్నారు. లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా సమస్యలు పరిష్కారం కాకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ప్రస్తుతం పనులు చేసుకొనుటకు అవకాశం ఉన్న కాలమని, పనులు త్వరగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పైకప్పు వేయుటకు, పైకప్పు పూర్తి చేసిన ఇళ్లపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో బలిజపేట మండలంలో 119 రూఫ్ స్థాయిలో, 51 రూఫ్ పూర్తి అయిన ఇళ్ళు ఉన్నాయని, మక్కువ మండలంలో 128 రూఫ్ స్థాయిలో, 38 రూఫ్ పూర్తి అయిన ఇళ్ళు ఉన్నాయని, కొమరాడ మండలంలో 272 రూఫ్ స్థాయిలో, 84 రూఫ్ పూర్తి అయిన ఇళ్ళు ఉన్నాయని, ఇటువంటి వాటిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. వచ్చే 20 రోజుల్లో పనులు శరవేగంగా సాగుటకు శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు.నిర్దేశిత లక్ష్యంలో జిల్లాలో ఇప్పటికే 60 శాతం పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. సొంత స్థలాలు కలిగిన ఇళ్ళ నిర్మాణాలపై అధిక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఎప్పటికప్పుడు డేటా అప్ డేట్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. సొంత స్థలాలు కలిగిన ఇళ్ళ డేటా అప్ డేట్ లో జియో టాగింగ్ పక్కాగా ఉండాలని, ఎటువంటి తప్పులకు అవకాశం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. లబ్ధిదారులను ప్రేరణ కల్పించి గృహాలు సకాలంలో పూర్తి కావడానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి వారం చెల్లింపులు చేస్తున్నామని లక్ష్మీశా చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తి కావడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. మండలాల్లో గృహ నిర్మాణాలు వేగం పుంజుకొనుటకు ప్రత్యేక అధికారులను నియమించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు. నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్లకు పథకానికి సంబంధించిన విపరాలతో బోర్డులు విధిగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఇళ్ల కాలనీలలో విద్యుత్, తాగు నీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీతానగరం మండలం కాసా పేట గ్రామం కాలనీకి రెండు రోజుల్లో విద్యుత్ అందించాలని ఆయన ఆదేశించారు. ఏడాది చివరి నాటికి రాష్ట్రంలో 10 లక్షల గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే 2.82 లక్షల గృహాలు పూర్తి అయ్యాయని, 8 లక్షల గృహాలు వివిధ దశలలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా సీట్ యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, మునిసిపల్ కమిషనర్లు జె. రామ అప్పల నాయుడు, హెచ్. శంకర రావు, ఎస్. సర్వేశ్వర రావు, ఎం.పి.డి.ఓ జావేద్, గృహ నిర్మాణ సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో మరో 3 ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ కియోస్కులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణ నగరంలో ప్లాస్టిక్ ను జూన్-5, 2022 తేదీన నిషేధించామని జివిఎంసి కమిషనర్ ఏ రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ప్రపంచాన్ని ఆక్రమించిన ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయవలసిన అవసరం ఉంది, అందుకు కఠిన నియమాలతో నగరంలో ప్లాస్టిక్ ను నిషేధించామని, నిషేధం తరువాత ప్రజలలో మార్పు వచ్చిందని, నగరంలో రోజుకు 10 టన్నుల ప్లాస్టిక్ ను వినియోగించేవారని, ప్రస్తుతం అది 3 టన్నుల ప్లాస్టిక్ వస్తుందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపడవచ్చని, అందుకు కాగితపు, చెక్క, ఆకులతో చేసిన ప్రత్యామ్నాయ వస్తువులు వాడాలని తెలిపారు. పూర్తి మార్కెట్లో మొదట ప్లాస్టిక్ కియోస్కు ను ఇటీవల ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా నగరంలో తొమ్మిది కియోస్కులు గవరకంచర పాలెం, అనకాపల్లి మెయిన్ రోడ్డు, గాజువాక, మధురవాడ, తగరపువలస, చేపగుంట, ఎంవిపి కాలనీ, జగదాంబ జంక్షన్, సీతమ్మధార తదితర ఆప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు.

ఈ ప్లాస్టిక్ కియోస్కుల ద్వారా నగరంలో గల వివిధ వాణిజ్య, వినియోగదారుల, డిఆర్డిఓ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిచే ఆమోదించిన మొక్కజొన్న ముడి పదార్థాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులను అందుబాటులోనికి ఉన్నాయని, ఇవి 90 రోజులలో భూమిలో పూర్తిగా కలుసిపోయి ఎరువుగా మారుతాయని పేర్కొన్నారు. ఈ కియోస్కుల ద్వారా చెక్క, ఆకులు, పేపర్ స్టాల్, నార తదితర వస్తువులు తక్కువ ధరలకే అందుబాటులో వున్నాయని తెలిపారు. నగర ప్రజలు భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించేందుకు ప్లాస్టిక్ విడవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

బ్రాహ్మణ్ ద గ్రేట్"

దేశం అంతటా బ్రాహ్మణులను గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇది ఇలా ఉండగా మధ్య ప్రదేశ్ ఐఎఎస్‌కి చెందిన నియాజ్ ఖాన్ గారు బ్రాహ్మణ్ ద గ్రేట్ అనే పుస్తకాన్ని రాసారు.. ఇంకా విడుదల కాలేదు...

మునేష్వర్ కుమార్, నవభారత్ టైమ్స్ పాత్రికేయుడు- దేశంలో బ్రాహ్మణుల గురించి చర్చ జరుగుతోంది. మోహన్‌జి భాగవత్ గారి వ్యాఖ్యల తరువాత వివాదం మరింత పెద్దదైంది. ఈ మధ్యలో మీరు బ్రాహ్మణ్ ద గ్రేట్ అనే పుస్తకాన్ని రాసారు. ఇది ఎందుకు రాసారు, ఇందులో ఏమి ఉంది.

నియాజ్ ఖాన్- మోహన్‌జి ఈ మధ్యనే ట్వీట్ చేసారు. నేను బ్రాహ్మణులకే సంబంధించి చాలా కాలంగా రిసర్చ్ చేస్తున్నాను. ఈ మధ్యలో భాగవత్‌జి వ్యాఖ్య రావడం యాధృచ్ఛికం మాత్రమే. ఇంక పుస్తకంలోని విషయమేమిటంటే, నేను వేదాలను అధ్యయనం చేసాను. పురాణాలను అధ్యయనం చేసాను. ఉపనిషత్తులను చదివాను. ప్రత్యేకంగా కౌటిల్యుని జీవిత చరిత్రని అధ్యయనం చేసాను. అది చాలా ప్రేరణ కలిగించింది. 3000 వేల సంవత్సరాల చరిత్రని తిరగేసినప్పుడు బ్రాహ్మణులు నిరంతరత దేశంలో చాలా సుదృఢంగా ఉంది. పూజ, ఆధ్యాత్మిక విద్య, ఇతర సంస్కారాల అందిచడంతో పాటు ఉపాధ్యాయులుగా పని చేసారు. అవసరమైన దేశానికి సహకరించారు. దేశ సీమలకి కూడా బలాన్ని చేకూర్చారు. నాకు ఇది ఒక ప్రత్యేకమైన విషయం అనిపించింది. 3000 సంవత్సరా గొప్ప చరిత్ర కలిగిన ఈ కమ్యూనిటీపైన ఒక పుస్తకం రాయాలని అనిపించింది. ఈ ప్రేరణతోని బ్రాహ్మణ్ ద గ్రేట్ అనే పుస్తకం రాబోతోంది.

పాత్రికేయుడు- మీరు ఏ ఏ వేదాలను అధ్యయనం చేసి విషయ సేకరణ చేసారు.

ని.ఖా- వేదాలు నాలుగు ఉన్నాయి. అవి చాలా విస్తృతమైనవి. వాటిని చదవాలంటే 6 నెలలకి పైగా సమయం పడుతుంది. నేను ప్రముఖంగా హెూలీ వేదాస్ పుస్తకాన్ని చదివాను. దాంట్లో అనేక మంత్రాలు ఉన్నాయి. నాలుగు వేదాలకి సంబంధించిన ఇది మంచి పుస్తకం. వీటితో పాటు దక్షిణ, ఉత్తర భారత దేశానికి బ్రాహ్మణులకి సంబంధించి అధ్యయనం చేసాను. ఉపనిషత్తుల విజ్ఞాన్ని గురించి చదివాను. దధీచి గురించి చదివాను. భారత దేశంలోని అందరు మహాపురుషుల గురించి, ప్రత్యేకంగా చాణుక్యుడి గురించి చదివాను. ఇలా విస్తృతంగా, లోతుగా అధ్యయనం చేసిన తరువాత గత 50-70 సంవత్సరాల వెనక బ్రాహ్మణుల స్థితి ఎలా ఉంది, 3000 సంవత్సరాల క్రితం ఎలా ఉంది, స్వాతంత్ర్యం వచ్చాక వీరి స్థితి ఎలా ఉంది అనే విషయాన్ని తులనాత్మకంగా అధ్యయనం చేసాను. ఇవి అన్నీ అధ్యయనం చేసాక ఈ నవల రాసాను.

పాత్రికేయుడు- బ్రాహ్మణులు బ్రహ్మద్వారా సృష్టించబడ్డారని మీరు ఒక ట్వీట్ చేసారు, ఆ ట్వీట్ తరువాత అనే ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. మీరు బ్రాహ్మణులని ఎందుకు సమర్థిస్తున్నారనే వ్యాఖ్య కూడా వచ్చింది.

ని.ఖా.- నేను చార్ల్స్ డార్విన్ (Charles Robert Darwin), హర్బర్ట్ స్పెన్సర్ (Herbert Spencer) ద్వారా ప్రతిపాదించిన పరిణామ సిద్ధాంతం (Theory of evolution) ప్రకారం కాలంతో పాటు ఏ జీవరాశి అయితే మనగలుగుతుందో అది మాత్రమే భూమి పై జీవించి ఉంటుంది. దీని ఆధారంగానే బలం ఉన్నవాడే జీవిస్తాడు (Survival of the fittest) అనే సిద్ధాంతం వచ్చింది. ఈ విధంగా 3000 సంత్సరాల చరిత్రని తిరగేస్తే అనే భూకంపాలు, తుఫాన్లు వచ్చాయి. విదేశాల నుంచి వచ్చి పరిపాన చేసారు. బ్రాహ్మణుల వ్యవస్థ, పరంపర కొనసాగుతూ వచ్చింది. వేదాలు, వారి సామాజిక గతి నడుస్తూనే ఉంది. ఎన్ని విషయ పరిస్థితులు వచ్చిన బ్రాహ్మణులు జివిస్తూ వచ్చారు. కేవలం జీవించడం కాదు, దేశ గౌరవాన్ని ముందుకి తీసుకు వెళ్ళారు. ఆధ్యాత్మిక క్షేత్రంలో బలాన్ని అందించారు. సీమా క్షేత్రాలకు బలాన్ని చేకూర్చగలిగారు. గొప్ప సంస్కృతిని నిలిపి ఉంచారు. ఈ ధృవ్య చరిత్రలో ఏళ్ళు ఇక్కువ చాలా వ్యాపకమైనది. చాలా పెద్దది. ఈ సందర్భంగానే నేను ఆ ట్వీట్ సాహిత్యపరమైనది. దాని ద్వారా చరిత్ర తిరగేస్తే ఏళ్ళు గొప్పగా రాణించారని, వారికి ఇచ్చిన పనిని గొప్పగా నిర్వర్తించారని చెప్పాను.

పాత్రికేయుడు- మీరు వేదాలు ఇతర గ్రంథాల గురించి ప్రస్తావించారు. ఈ మధ్యనే దేశంలో రామచరిత్ మానస్, మరి కొన్ని పుస్తకాలకి సంబంధించి అనేక వాదోపవాదాలు వస్తున్నాయి. దానిని గురించి మీరేమంటారు.

ని.ఖా.- నేను ఇటువంటి వివాదాలలో పడదలుచుకోలేదు. నా విషయం భిన్నమైనది. నా అధ్యయనం బ్రాహ్మణుల ఐ.క్యూ., పుట్టుకతో వచ్చిన గుణాలు వాళ్ళ పనితీరుకి సంబంధించినది. దేశంలోని వర్ణ వ్యవస్థ, అస్పృశ్యత, ద్వేషం లాంటి విషయాలపై నేను ఏ మాత్రం వెళ్ళదలుచుకోలేదు. నేను వీరిని ప్రపంచంలో ఒక గొప్ప మేధావి వర్గంగా ఉండినారని అనుకుంటున్నాను. ప్రపంచంలో అనేక ఆవిష్కరణలకి సంబంధించి తెల్లవారిని గురించుకుబడతారు. ఆరబ్ యొక్క యహూదీ (జ్యూస్ అనబడతారు) లను తీసుకుంటే ప్రపంచంలో విజ్ఞాన ప్రథమ స్థానంలో వారిని పరిగణిస్తారు. బ్రాహ్మణులు కూడా మన దేశంలో ప్రథమ (1st Class) స్థాయి దృష్టిభిని చూపించారని నాకు అనిపిస్తుంది. అందువలన నా విషయ వస్తువు ఈ గ్రంథాలకి సంబంధించినది కాక, నేను అవి చదవదలుచుకోలేదు.. నేను కేవలం అద్భుతమైన ప్రతిభ చూపిన గొప్ప గొప్ప సాధు, సంత్‌లు, ఋషులు, జ్ఞానులు, ఆచార్యులు లాంటి వారు ఉండిన, దేశం కోసం ఎంతో చేసినటువంటి ఆ వర్గం యొక్క కర్మ పై నా పుస్తకం ఆధారపడి ఉంది తప్ప, నేను ఈ వివాదాలలో పడదలుచుకోలేదు.

పాత్రికేయుడు- ధార్మిక పుస్తకాల వివాదమంతా బ్రాహ్మణులపైనే ప్రశ్నలు సంధించబడుతున్నాయి.. వర్ణ వ్యవస్థ ప్రశ్నించబడుతోంది... రామ్ చరిత్ మానస్ చౌపాయిల తప్పుడు వ్యాఖ్యానం జరుగుతోంద.. కొందరు ఈ చౌపాయిలను తప్పుగా వ్యాఖ్యానిస్తున్నారని కూడా అన్నారు.. మీరు ఏమంటారు.

ని.ఖా.- ఏ ధర్మిక పుస్తకాన్ని తీసుకుని చదివిన కేవలం ఆ పుస్తకంలో సంతృప్తిపడడం కష్టము. ఏ శాస్త్రాన్ని తీసుకున్నా, ఏ పుస్తకాన్ని తీసుకున్నా ప్రతీ వ్యక్తి సంతృప్తి చెందడు. వివాదానికి దారి తీస్తుంది. ఒక్కొక్క వ్యక్తి ఒక్కో రకంగా వ్యాఖ్యానిస్తాడు. కాబట్టి నేను వీటి లోతులవైపుకి వెళ్ళను. నేను వర్ణ వ్యవస్థని సమర్థించను. ద్వేషాన్ని సమర్థించను. నా పుస్తకంలో ఎటువంటి ద్వేషము కనిపించదు. నాకు తెలిసి మన దేశంలో ఒక గొప్ప జాతిగా (బ్రాహ్మణ) ఉండేది. వారిది భగవాన్మయ్యము ప్రధానమైన. వాళ్ళ ఐ.క్యూని చూస్తే వాళ్ళు ఇప్పటికీ అనేక రంగాలలో గొప్ప పనితీరుని కనబరుస్తున్నారు. వాళ్ళ మేధని దేశం కోసం మరింత గొప్పగా వాడుకుంటే... నేడు వాడుకుంటున్నారు కూడా.. మరింత లాభాన్ని పొందవచ్చు. మరొక విషయం నేను అనుకునేది.. వర్ణ వ్యవస్థ ఏర్పడినప్పుడు, అది ఎవరి పట్టు ద్వేషంతో కూడినది కాక సమాజం సౌఖ్యంగా కొనసాగడానికి ఏర్పడిన పని విభజన మాత్రమే. కాలంతో పాటు ద్వేషం విస్తరించింది. కానీ చాణుక్యుడు లాంటి గొప్పవాడు, చంద్రగుప్త మౌర్యుడులాంటి గొప్ప రాజుని నిర్మాణం చేసాడు. విశాలమైన, సమర్థవంతమైన భారత నిర్మాణం చేసాడు. బ్రాహ్మణు ద్వేషానికి బదులు దేశం యొక్క ఏకత్వం కోసం పని చేసారు. అందరి కోసం పని చేసారు. ప్రేమ పంచారు. వాళ్ళా ఆశీర్వాదం అందరికి ఉంటుంది. బ్రాహ్మణుడు అంటే ఏకత్వానికి పేరు. అక్కడ ద్వేషానికి స్థానం లేదు. నేను ఒక కులానికి చెందిన వాడిని కాబట్టి, మరొకరిని తక్కువ అనుకునే వారికి నేను సమర్థకుడిని కాను. బ్రాహ్మణుడు దేశం యొక్క ఏకత్వానికే ఉన్నాడు. వాళ్ళు సమర్థ భారతిని నిర్మిస్తారు. నేను అస్పృశ్యత, వర్ణ వ్యవస్థ, ఎక్కువ-తక్కువని నేను ఎంత మాత్రం సమర్థించను. విశ్వసించను. భారతీయులమైన మనం అందరమూ ఒక్కటే.

పాత్రికేయుడు- పుస్తకం వచ్చాక అందులో ప్రత్యేకత ఏమి ఉంటుంది. పాఠకుడికి ఆకర్షణ ఏమిటి.

ని.ఖా.- పాఠకులు దీనిని సమీక్ష చేస్తారు. ఇద ఒక రకమైన ఫిక్షన్. ఇది ఒక కాల్పనిక కథ. కానీ ఇది భారత దేశాన్ని దర్శింపజేస్తుంది. ఇది ఒక మంచి ప్లాట్ కలిగి ఉంది. మంచి నవల. మంచి కథ ఉంది. స్వాతంత్ర్యం తరువాత పరిస్థితులు ఎలా మారాయనే విషయాలు కళ్ళు తెరిపించేలా ఉంటాయి. ఏ విధంగా భౌతికవాదంతో మన పర్యావరణ ముడిపడింది. ఏ విధంగా భౌతికవాదం మన సమాజాన్ని బలహీనం చేస్తాంది. పశ్చిమం ఏ విధంగా మనల్ని ఆధారపడేలా చేసింది. మన సంస్థలు, సంస్కృతి ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నాయి. బ్రాహ్మణుడితో పాటు నేడు దేశం యొక్క స్థితి ఎలా ఉంది, మన బలము, బలహీనతలు ఏమిటి, భారత దేశాన్ని ఏ విధంగా బలసంపన్నం చేయగలము, ఏ విధంగా బ్రాహ్మణులను మంచి పాత్రని కల్పించి, దేశం ముందు ఉన్న సమస్యలను ఏ విధంగా అధిగమించవచ్చు ఇవి అందులో ఉన్నాయి. పుస్తకం వచ్చిన తరువాత దానిని ఆమూలాగ్రం చదవనంత వరకూ రచయిత ఒక కథనంతో, నవలగా, ఫిక్షన్‌ని నిర్మించుకుని ఏ ఉద్దేశ్యాన్ని, సందేశాన్ని చేరవేయాలనుకుంటున్నాడో అది అర్థం కాదు. కానీ నిశ్చితంగా చెప్పేదేమిటంటే, భారత్ దర్శనమిస్తుంది, భారత్ సాధించినది తెలిసవస్తుంది. స్వాతంత్ర్యం తరువాత ఏ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఏ ఏ సంఘర్షణ చేయవలసి వస్తాంది లాంటి విషయాలు తెలుస్తాయి. బ్రాహ్మణులను కేంద్రంలో పెట్టుకుని నవల యొక్క కథ ముందుకి సాగుతుంది.

పాత్రికేయుడు- మీరు బ్రాహ్మణులే ఎందుకని కథావస్తువుగా ఎంచుకున్నారు.

ని.ఖా.- ఇదాళ కాకపోతే రేపు ఎవరో ఒకరు రాస్తారు. తెల్లవారు చాలా శక్తిమంతులు. చాలా జ్ఞాన పంతులు ఓలంపిక్‌లో గోల్డు మెడలులన్నీ వాళ్ళే సాధించగలుగుతారు. బుకర్ ప్రైజ్‌లు, ఆస్కార్లు అన్నీ వారికే వస్తుంటాయి. వైజ్ఞానికల విషయం కూడా అలాంటిదే. నేను బ్రాహ్మణుల గురించి మాట్లాడుతున్నానంటే వాళ్ళది కూడా ఒక గొప్ప చరిత్ర ఉంది. పూర్తి చరిత్రలో చాణుక్యుడులాంటి వ్యక్తి, అతడు పూర్వాహర్త, అర్థికవేత్త, రాజకీయవేత్త, అచూర్యు ఇలా అనేక గుణాలతో నిండిన వాడు. చాణుక్యుడు లాంటి మరొక వ్యక్తి భారత్‌లో పుట్టడేమో. చాణుక్యుడు నిజాయితీకి కొలబద్దలాంటి బ్రాహ్మణుడు. దధీచి, పరశురాముడు వీళ్ళ చరిత్ర చాలా గొప్పది. భారత్ ఇప్పటికీ వీళ్ళని తలుచుకుంటుంది. చరిత్రలో వీళ్ళు గొప్ప పదర్శన చేసి చూపించారు. అది మరిచిపోలేనిది. నేను వాటినే గుర్తు చేసుకుంటున్నాను. వాళ్ళు ప్రత్యేకము. చరిత్రని మార్చగలిగారు. సంరక్షణ చేయగలిగారు. దేశ సీమలను బలసంపన్నం చేసారు. అవసరమైనప్పుడు కత్తి దూసారు. శాస్త్రాలను అధ్యయనం చేసారు. భారతీయులను కలిపారు. సంస్కృతిని రక్షించారు. అటువంటి అద్భుతమైన ప్రదర్శన చేసిన వర్గం తప్పకుండా కథావస్తువు. గొప్ప కథ.

పాత్రికేయుడు- ఒక సమయంలో మీరు మీ పేరుని మార్చుకోవాలని అనుకున్నారు. దేశంలో దీనిపై విస్తృతంగా చర్చ కూడా జరిగింది.

ని.ఖా.- నేను ప్రతికాత్మకంగా ఒక ట్వీట్ చేసాను. 50 మంది లేదా 100 మంది కలిసి ఒక బలహీనుణ్ణి చుట్టు ముంటిట కొట్టడంలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. ముస్లిము అయినా క్రైస్తవుడైనా అందరూ భారతీయులమే ఎవరు లించింగ్‌కి గురిఅయినా ఒక భారతీయుడి ప్రాణం పోతుంది అనే సందేశాన్ని నేను నా ట్వీట్ ద్వారా ఇచ్చాను. దేశంలో ఒక ధర్మాన్ని ఆధారం చేసుకుని ఇటువంటి సంఘటనలు జరగకూడదనేదే నా అభిప్రాయం. ఇటువంటి సంఘటనల గురించి ఆలోచించాలని, వీటిని ఆపువేయాలనే ఉద్దేశ్యంతో ఆ ట్వీట్ చేసాను. ఆ ట్వీట్ ద్వారా జాగరణ తెద్దామని అనుకున్నాను.

పాత్రికేయుడు- నియాజ్ ఖాన్ కశ్మీర్ ఫైల్స్, పఠాన్ ఈ రెండింటిని వ్యతిరేకిస్తారెందుకని.

ని.ఖా.- మీరు కశ్మీర్ ఫైల్స్ ని ఒక సారి చూడండి... బ్రాహ్మణులు..

పాత్రికేయుడు- మీపైన ప్రభుత్వానికి కూడా చాలా కోపం వచ్చిదిం...

ని.ఖా.- నేను బ్రాహ్మణులను నా సంపూర్ణ సమర్థనని తెలియజేసాను. నేను అన్నది కాశ్మీర్ ఫైల్స్ చాలా ధనం సంపాదించింది. వాళ్ళు (బ్రాహ్మల) కథపైన డబ్బు సంపాదించారు కాబట్టి వాళ్ళ పిల్లలకి విద్యాభ్యాసానికి, ఇళ్ళు నిర్మాణానికి ఆ డబ్బుని వ్యయం చేయాలని అన్నాను. బ్రాహ్మల బాధని చూపించారని నేను సినిమాని అభినందించాను. నేను ముస్లిమ్ ఏంగల్‌లో మాట్లాడేసరికి దానిని ప్రజలు తప్పుగా అర్థం చేసుకున్నారు. వాస్తవానికి బ్రాహ్మణుల బాధయే నా భావనగా వ్యక్తమైంది. నాకు ఎటువంటి దురుద్దేశ్యము లేదు. కానీ ని.ఖా. అనే ఒక ప్రత్యేకమైన వాడు మాట్లాడాడు అనే ధృశ్య తప్పుగా ప్రజలలోకి వెళ్ళింది. అలా ఒక దాన్ని పట్టుకుని మరొక దానిని వదిలేయడం వలన నాకు విరుద్ధంగా ప్రచారం జరిగింది. వాస్తవానికి నాకు సినిమాపై మంచి భావనే ఉంది. బ్రాహ్మణులు నిజంగా చాలా బాధని అనుభవించారు. అందుకే సినిమా బాగా ఆడింది, డబ్బు వచ్చింది. కాబట్టి బ్రాహ్మలకి సహాయం అందించడానికే ఆ డబ్బు వెచ్చించడం నైతిక బాధ్యత అనేది నా ఉద్దేశ్యం.

పాత్రికేయుడు- మీ పుస్తకం విపణిలోకి రావడానికి ఇంకా ఎంత కాలం పడుతుంది.

ని.ఖా.- 10-15 రోజులలో వస్తుంది. బహుశా మార్చిలో. అమెజాన్, కిండల్‌లో కూడా లభిస్తుంది.

పాత్రికేయుడు- పుస్తకావిష్కరణకి ఎవరిని పిలుస్తున్నారు..

ని.ఖా.- ఎవరిని పిలవాలనేది ఇంకా అంతిమ నిర్ణయం అవ్వలేదు.

పాత్రికేయుడు, ని.ఖా.- కృతజ్ఞతలు.

విపత్తు సమయంలో ప్రాణ నష్టం నివారణకు అందరి సహకారం అవసరం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): విపత్తుల సమయంలో ప్రాణ నష్టం జరుగకుండా అందరి సహకారం అవసరమని రెవెన్యూ డివిజనల్ అధికారి బి. శాంతి వెల్లడించారు. పరిశ్రమల్లో ప్రమాదాలపై అవగాహన కోసం చిలకపాలెంలోని నాగార్జున అగ్రికం లిమిటెడ్‌లో గురువారం క్లోరిన్ గ్యాస్ లీకేజి అయితే తీసుకోవాల్సిన చర్యలపై పొందూరు మండలం కేశవదాసుపురం, ఎచ్చెర్ల మండలం అరినామ అక్కివలస గ్రామ ప్రజలను అప్రమత్తంపై మాక్ డ్రిల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపత్తు సంభవించినప్పుడు ఎలాగైతే స్పందిస్తారో అలాగే మాక్ డ్రిల్ నిర్వహించినప్పుడు తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా, వైద్యం, రెవెన్యూ, తదితర శాఖలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి పరిశ్రమల శాఖ సేఫ్టీ అధికారి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఎన్ ఎ సి ఎల్ ఉపాధ్యక్షులు శేషగిరిరావు మాట్లాడుతూ మాక్ డ్రిల్ చేయడం వలన జిల్లా లో జరగబోయే ప్రమాదాలపట్ల అవగాహన కల్పించడమైనదని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సియల్ నుండి సమాచారం వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తదుపరి చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగితే అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించి ప్రాణ నష్టం నివారణకు జరుగకుండా సహకరించాలని కోరారు.

పరిశ్రమలో క్లోరిన్ గ్యాస్ విడుదలైన వెంటనే సైరన్ మ్రోగగానే కంపెనీలో పనిచేస్తున్న సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎన్ఎసిఎల్ లో ప్రమాదం జరిగిన తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం సమాచారం తెలుసుకొని రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖలు, వైద్య ఆరోగ్య శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎన్.డి.ఆర్.ఎఫ్., తదితరమైన శాఖలను సమాయత్తం చేసి ప్రమాదం జరిగిన ప్రదేశంనకు ఆయా శాఖలు చేరుకొని సహాయక చర్యలు చేపట్టడమైనది. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అదుపులోకి తీసుకువచ్చేందుకు తమ వంతు పాత్ర పోషించారు. సంఘటనలో క్షతగాత్రులను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రథమ చికిత్స చేసి అక్కడ నుండి కొంత మందిని అంబులెన్స్ లపై మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. క్లోరిన్ గ్యాస్ వ్యాపించకుండా అగ్నిమాపక శాఖ నీరు స్ప్రెట్టింగ్ చేసి ప్రమాద ప్రాంతాన్ని అదుపులోకి తీసుకొచ్చారు.

కేశవదాసుపురం గ్రామంలో ఎన్ఎసియల్ సిబ్బంది ఆటోపై క్లోరిన్ గ్యాస్ వ్యాప్తిపై ప్రచారం చేసి గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈశ్ శంకర్ నాయక్, అగ్నిమాపక శాఖ అధికారి వీరభద్రరావు, ఎన్.డి.ఆర్.ఎఫ్., పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ నుండి డిఈ రమణ మూర్తి, జాతీయ విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి. రాము, వైద్య ఆరోగ్య శాఖ నుండి మెడికల్ ఆఫీసర్ అప్పారావు, రవాణా శాఖ ఎంవిఐ గంగాధర్, ఎన్ఎసియల్ ఉపాధ్యక్షులు కె. శేషగిరిరావు, జనరల్ మేనేజర్ కె. శ్యాం ప్రసాద్, డిజయం ఏఎస్ ఎస్ ఎన్ వర్మ, సేఫ్టీ మేనేజర్ వెంకటరాజు, పరిశ్రమలో వివిధ విభాగాలకు చెందిన అధిపతులు, గ్రామ పెద్దలు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, వైద్య సిబ్బంది, యన్.డి.ఎం.ఎ. వాలంటీర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో తొడగొట్టిన నారా లోకేష్

ఆయన ఒక్క చిటికేస్తే చాలు.. ఛాలెంజ్

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)టీటీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోంది. అడుగడుగునా ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు. లోకేష్ కూడా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అయితే.. లోకేష్‌కు వస్తున్న ఇంతటి ఆదరణను చూసి వైసీపీ ఓర్వుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోంది. ఏకంగా పోలీసులే రంగంలోకి దిగి పాదయాత్రలో కనీసం మాట్లాడేందుకు కూడా మైక్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారంటే లోకేష్ ఏ పరిస్థితుల్లో పాదయాత్ర చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇదన్నీ ఒక ఎత్తయితే పోలీసులే.. లోకేష్‌పైన ఐదారు కేసులు పెట్టడం గమనార్హం. ఈ వరుస చర్యలన్నీ లోకేష్ పాదయాత్రకు తీవ్ర అడ్డంకులుగా మారాయి. అయినా సరే ఎక్కడా వెనక్కి తగ్గకుండా లోకేష్ పాదయాత్ర 24 రోజులు పూర్తి చేసుకుంది.

తొడగొట్టి చెబుతున్నా..!

పోలీసులు, ప్రభుత్వం చర్యలతో విసిగిపోయిన నారా లోకేష్.. తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. శ్రీకాళహస్తిలో జరిగిన సభలో ఓర్పు, సహనాన్ని పరీక్షించకండంటూ తొడ కొట్టారు లోకేష్. ' చంద్రబాబు ఒక చిటికేస్తే చాలు.. వైసీపీ మూకల సంగతి ఇప్పుడే చూస్తాం.. కట్ డ్రాయర్‌తో ఊరేగిస్తాం. రాబోయేది మా టీడీపీ ప్రభుత్వమే. పోలీసులకు పాస్టెంగులు ఇచ్చేది నేనే.. అది గుర్తుంచుకోండి. నన్ను ఇంతలా ఇబ్బందులు పెడుతున్నారు. మరోవైపు మా నాన్న గారు చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారు. శ్రీకాళహస్తిలోని బడా చోర్ సంగతులు అన్నీ నాకు తెలుసు. చట్టాలు కొంతమంది చుట్టాలు అవుతున్నాయి. బడా చోర్ ఏమేమి దోపిడీ చేస్తున్నాడో తెలుసు. చరిత్రను బయటకు లాగుతా. అన్నిటిపైనా తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటా. ఇళ్కుడ ఎమ్మెల్యే ఇసుక దోపిడీ చేస్తే కేసు ఉండదు కానీ.. నేను సుప్రీం ఎక్కి మాట్లాడితే కేసు పెడతారా..?. ఇదేం న్యాయం ' అంటూ పోలీసు అధికారులతో నారా లోకేష్ తీవ్ర వాగ్వాదానికి దిగారు. లోకేష్ మాట్లాడుతున్నంత సేపు అభిమానులు, కార్యకర్తలు 'జై తెలుగుదేశం.. జై జై నారా లోకేష్' అంటూ నినాదాలతో హోరెత్తించారు.మరోవైపు.. ఇవాళ జరిగిన నారా లోకేష్ పర్యటనలో తీవ్ర ఉద్రిక్త చోటుచేసుకుంది. ఏర్పేడులోని మల్రిమండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లోకేష్‌పై దాడి చేసేందుకు వైసీపీ మూకల ఏర్పాట్లు చేసుకున్నాయి. స్కూల్ లోపల 15 మంది దుండగులు పొగెనట్లు టీడీపీ శ్రేణులు పసిగట్టాయి. వెంటనే పోలీసులకు టీడీపీ నేతలు సమాచారం ఇచ్చారు. ఎలిమెంటరీ.. అది కూడా చిన్న పిల్లలు చదివే స్కూల్‌లో! వైసీపీ నేతలకు ఏం పని..? అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. అయితే.. వైసీపీ నేతలతో పోలీసులు చర్చించిన తర్వాత ఎలాంటి ఇబ్బంది లేదు పాదయాత్ర చేసుకోవచ్చని టీడీపీ నేతలకు చెప్పడంతో కాస్త పరిస్థితి సద్దుమణిగింది. అయితే పోలీసుల తీరుపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాయి. 'అసలు మీరు లోకేష్ పర్యటనకు రక్షణగా వచ్చారా..? లేకుంటే వైసీపీ మూకలకు కాపలాగా వచ్చారా?' అంటూ పోలీసులను టీడీపీ నేతలు ప్రశ్నించారు. దీంతో కాసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది.మొత్తానికి చూస్తే.. ఈ వరుస ఘటనలను బట్టి లోకేష్ పాదయాత్రపై వైసీపీ ఏ రేంజ్‌లో పగబట్టిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ పాదయాత్ర చేశారు. ఆ యాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. బకవేళ ఇప్పుడు వైసీపీ వ్యవహరిస్తున్నట్లే.. అప్పుడు టీడీపీ ప్రవర్తించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో మరి.

ఉగాది నాటికి 5 లక్షల గృహాలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఉగాది నాటికి 5 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజంగ్ డైరెక్టర్ జి.లక్ష్మీశా అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు విచ్చేసిన మేనేజంగ్ డైరెక్టర్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే 2.82 లక్షల గృహాల నిర్మాణం పూర్తి అయ్యాయని చెప్పారు. రూఫ్ స్థాయి, రూఫ్ పూర్తి స్థాయిలో 3 లక్షల గృహాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభం కాని గృహాల నిర్మాణం వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఏడాది చివరి నాటికి 10 లక్షల గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా ఉన్నామని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 13,790 గృహాలు ఉగాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని మేనేజంగ్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికి 8 వేల గృహాలు పూర్తి అయ్యాయని చెప్పారు. 60 శాతం మేర పూర్తి అయ్యాయని, మిగిలిన గృహాలు వివిధ దశలలో ఉన్నాయని ఆయన వివరించారు. జిల్లాకు మొత్తం 24,580 గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు గృహాలు కల్పించాలని నిధులు మంజూరు చేస్తున్నాయని అన్నారు. అన్ని కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా సీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు పాల్గొన్నారు.

వాణిజ్య విభాగం అధ్యక్షులుగా వానపల్లి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వానపల్లి ఈశ్వరరావును జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గా నియమించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్, రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ, సుబ్బా రెడ్డి కి శాలువా కప్పి ఈశ్వరరావు కృతజ్ఞలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు, మాజి మంత్రి అవంతి శ్రీనివాస్ కు నాయకులు, కార్యకర్తలకు , ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా నాయకుల ఆదేశాలుమేరకు, పార్టీ అభ్యున్నతకు, పనిచేస్తానని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన నా మిత్రులకు శ్రేయోభిలాషి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

లా నేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు లబ్ధి: కె కె రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లానేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు లబ్ధి చేకూరుతుందని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ లిక్షి కె కె రాజు గారులి అన్నారు.

ఈ మేరకు న్యాయవాదుల ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం ముఖ్యమంత్రి లిక్షి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిలి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో జూనియర్ న్యాయవాదులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.న్యాయవృత్తిలో చేరి ఎన్రోల్మెంట్ అయిన జూనియర్ న్యాయవాదులకు ప్రాక్టీస్ సమయంలో ఎటువంటి ఆదాయం ఉండదనిఅటువంటి వారికి చేయూతనిచ్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు లా నేస్తంపథకం ద్వారా ప్రతినెల 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని అందులో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి 30వేల రూపాయల నగదును జూనియర్ న్యాయవాదుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. మూడు సంవత్సరాలపాటు వారికి లా నేస్తం పథకం ద్వార లబ్ది చేకూరుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్ రావు, కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,కె.వి.యన్. శశికళ, ఎరంశెట్టి శ్రీనివాస్ రావు, చిన్నారావు,బోర పరదేశి రెడ్డి,మరియు మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు న్యాయవాదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రంనాయుడు సిద్ధాంతాలు భావితరానికి ఆదర్శనం

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర అయినటువంటి శ్రీకాకుళంలో పుట్టి. దేశవ్యాప్తంగా తెలుగు వారి గౌరవం తీసుకొచ్చిన వ్యక్తి స్వర్గీయ కింజరపు ఎర్రం నాయుడు గారిని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. ఆయన 66 జయంతిని పురస్కరించుకొని పాత గాజువాక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

సందర్భంగా మాట్లాడుతూ .. వెనుకబడిన వర్గకు వర్గాల్లో పుట్టి. నమ్మిన పార్టీ కోసం ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం సాగించిన వ్యక్తి ఎర్రం నాయుడు గారిని అన్నారు. స్టీల్ ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు కార్మికులు నిర్వహణం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని బి ఐ ఎఫ్ ఆర్ నుండి గట్టెక్కించిన ఘనత ఎర్రం నాయుడు గారికి దక్కుతుందని అన్నారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్. గాజువాక నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు. రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు 65వ ఇన్సార్జ్ బైపెల్లి గాంధీ. వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు. రెట్టి వాసు. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతున వెంకట్రావు. అధికార ప్రతినిధి వెల్లూరి శివప్రసాద్. మహిళా నాయకులు స్వర్ణపుడి రాంబాయి. సోలవరపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు

SREI

SREI EQUIPMENT FINANCE LIMITED

CIN : U70101WB2006PLC109898

(A Company under Corporate Insolvency Resolution Process by an order dated October, 8,2021 passed by Hon'ble NCLT Kolkata)

Head Office: Plot no. Y-10. Block EP, Sector-V, Salt Lake City, Kolkata-700091

Registered Office: Vishwakarma 86C, Topsia Road (South), Kolkata-700046

Email:sefl@srei.com Website:www.srei.com

స్థిర ఆస్తుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 రూల్ 8 (6) మరియు రూల్ 9 (1) సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారము స్థిర ఆస్తుల యొక్క ఈ వేలం అమ్మకం ప్రకటన.

ఇందు మూలంగా యావత్ ప్రజాబాహుళ్యానికి, ప్రత్యేకంగా రుణగ్రహీతలకు, జామీనుదారులకు తెలియజేయునది ఏమనగా దిగువ తెలిపిన స్థిరాస్తులు అనగా త్రైయ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎసెట్‌ఓన్") వారికి రాబట్టు సెట్టుబడిన/ స్వాధీనం చేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన త్రైయ వారికి రుణగ్రహీత మంచి జామీను వారి వివరములు కింద ఉయబడినవి.. అర్హత్మత అరికారి వారిచే స్వాధీనం చేసుకొనబడి వారి ఆధీనంలో ఉన్న ఆస్తులు 'ఎక్కడ ఉన్నవి అలా' మరియు 'అక్కడ ఏదు ఉన్నదో అది' మరియు 'ఎటువంటి పునరుద్ధరణ లేదు పద్ధతిలో' (నో రికోర్స్ బేసిస్) లను 29 మార్చి 2023న కేటిన త్రైయికి ఉన్న బాలాయి మొగలు వసూలు చేసుకొనుట నిమిత్తం అర్హత్మత అధికారి వారిచే విక్రయింపబడును. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

రుణ గ్రహీత/ జామీనుదారు పేరు	డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తము	ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం	తనఖాలో ఉంచబడిన ఆస్తుల వివరములు	రిజర్వు ధర / ధరావత్తు
డక్స్ క్రాపకల్ సికింద్రాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ లోన్ అకౌంట్ 128801	రూ. 18,03,77,728/- (పద్నాలుగు కోట్ల మూడు లక్షల డభ్భై ఏడువేల నూటయేడుగురు ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి, 15 జనవరి, 2021 తేదీ బాకీకి బకాయిలు మరియు వర్తించే పూర్వ పూర్వ నెలవారు లోన్ అగ్రిమెంట్ నెంబరు 128801 తేదీ : 21 మార్చి 2017 ప్రకారం అంతకు ఖర్చులు, అంతకు వర్తించు వడ్డీ ఖర్చులు అదనం.	తేదీ : 29.03.2023 సమయం : గం. 12.30 పిఎం నుండి గం. 1.30 పిఎం వరకు ఒక్కొక్కరిగా అంతరలేని పాల్గొనేవారు అందు నిబంధనలు ఒకటిగా	సర్వే నెం. 1/ఎ1/1ఎ- భాగము మరియు సర్వే నెం. 1ఎ1/1ఎ- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్నం పరిధిలోని చిరువామాలో ఆస్తి నిర్మాణములుతో సహా మరియు భూమిపై ఆనుబంధంగా శాశ్వతంగా చేయబడిన కట్టడములు, ప్రస్తుతము మరియు భవిష్యత్తులో వినియోగించుకోగల ఉమ్మడి ప్రాంతములతోసహా ఆనుబంధంగా ఉన్న వ్యవహారములతో సహా గల 600 చదరపు గజములలో భాగము (దిగువ తెలిపిన విధంగా) మొత్తం భూ భాగము. పరిధాన్యములతో కూడిన భూమి యొక్క వివరణాత్మక వివరములు దిగువ విధంగా యుండును : **ఎ)** సర్వే నెం. 1/ఎ1/1ఎ- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్నం పరిధిలోని చిరువామాలో గల 200 చదరపు గజములు (167.226 చదరపు మీటర్లు)కు పాదులు : **తూర్పు** : శ్రీ. సూర్యనారాయణ గారి ఇల్లు మరియు ఆంధ్ర భూమి స్థలము : **దక్షిణం** : డక్స్ క్రాపకల్ సికింద్రాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలము : **పడమర** : త్రైస్ **ఉత్తరం** : అంతుల్లా కె.మెహిదీ గారి అస్తి. **కొలతలు : తూర్పు** : 19 అడుగుల 6 అంగుళాలు (5.94 మీటర్లు) **దక్షిణం** : 90 అడుగులు (27.43 మీటర్లు) **పడమర** : 20 అడుగులు (6.09 మీటర్లు) **ఉత్తరం** : 92 అడుగుల 3 అంగుళాలు (28.12 మీటర్లు). **బి)** సర్వే నెం. 1ఎ1/1ఎ- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్నం పరిధిలోని చిరువామాలో గలభూమి యొక్క భాగము 200 చదరపు గజములు (167.226 చదరపు మీటర్లు)కు పాదులు : **తూర్పు** : ఆంధ్రభూమి యొక్క స్థలము: **దక్షిణం** : ఆంధ్రభూమి యొక్క స్థలము., **పడమర** : త్రైస్., **ఉత్తరం** : అంతుల్లా కె.మెహిదీ గారి మిగిలిన భూమి., **కొలతలు : తూర్పు** : 22 అడుగులు (6.70 మీటర్లు) **దక్షిణం** : 79 అడుగులు (24.07 మీటర్లు) **పడమర** : 22 అడుగులు 3 అంగుళాలు (6.78 మీటర్లు) **ఉత్తరం** : 83 అడుగుల 9 అంగుళాలు (25.53 మీటర్లు). **సి)** సర్వే నెం. 1ఎ1/1ఎ- భాగము, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 7, మున్సిపల్ కార్పొరేషన్ విశాఖపట్నం పరిధిలోని చిరువామాలో గల భూమి యొక్క భాగము అనగా 182 చదరపు గజములు (152.175 చదరపు మీటర్లు)కు పాదులు : **తూర్పు** : ఆంధ్రభూమి యొక్క స్థలము: 200 చదరపు గజములు (167.226 చదరపు మీటర్లు)కు **దక్షిణం** : డక్స్ క్రాపకల్ సికింద్రాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్థలము., **పడమర** : త్రైస్., **ఉత్తరం** : అంతుల్లా కె.మెహిదీ గారి మిగిలిన అస్తి., **కొలతలు : తూర్పు** : 20 అడుగుల 6 అంగుళాలు (6.24 మీటర్లు) **దక్షిణం** : 84 అడుగుల 7 అంగుళాలు (25.77 మీటర్లు) **పడమర** : 20 అడుగులు 9 అంగుళాలు (6.32 మీటర్లు) **ఉత్తరం** : 90 అడుగులు (27.43 మీటర్లు).	**రిజర్వు ధర :** **రూ. 4,50,00,000/-** (నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలు మాత్రమే) **ధరావత్తు :** **రూ. 45,00,000/- (నలభై** ఐదు లక్షల రూపాయలు మాత్రమే) **బిడ్ ఇంక్రిమెంట్ మొత్తము..** **రూ. 1,00,000/-**
ఆన్ సైట్/వర్క్ తేదీ మరియు సమయం :			మంగళవారం అనాయంగా మొదలే 02.03.2023 మరియు 03.03.2023 వరకు మధ్యాహ్నం 1:00 మరియు 3:30 గం. వరకు	
బిడ్ స్వీకరించు చివరి తేదీ మరియు సమయం :			29 మార్చి 2023, సాయంత్రం 5.00 గం. వరకు	
సంప్రదించవలసిన వ్యక్తి వివరములు మరియు మొబైల్ నెంబర్లు			ఎం. చంద్రశేఖర్ రావు (9849660605)	

అమ్మకం యొక్క పూర్తి వివరములు, ఘనతలు కొరకు వెబ్సైట్ లింక్ నందు పాందుపరచబడిన లింక్ https://sarfaesi.auctiontiger.net/EPROC/ and www.srei.com ద్వారా తెలుసుకొనవచ్చును.

చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన రూల్ 8(6)/ రూల్ 9(1)

సెక్యూరిటీ ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద సర్వేషియా చట్టం ప్రకారం చదువుకోవలెను

ఈ ప్రకటనను రూల్ 8(6) మరియు రూల్ 9(1) ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం రుణగ్రహీత/లు, బాకీదారు/లు మరియు తనఖాదారు/లు పైన తెలిపిన రుణము యొక్క నోటీసుగా పరిగణించగలరు. మరియు పైన తెలిపిన తేదీ నాడు ఈ-వేలం ప్రకటన యొక్క షరతులగురించి తెలుసుకోగలరు.

తేదీ : 24-02-2023
ప్రదేశము : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ఎం. చంద్రశేఖర్ రావు
అధీకృత అధికారి
సెల్: 9849660605
Email id : chandrashekar.rao@srei.com

ఆటలు ఆడేవారు బీట్‌రూట్ తింటే ఎన్ని లాభాలంటే..

ఏరోబిక్స్ చేసేవారు.. వారి పెర్ఫామెన్స్ మెరుగ్గా ఉంచుకోవాలంటే ఎప్పటికప్పుడు కచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి హెల్త్ ఫుడ్స్ తీసుకోవాలి. ఇవి వారి ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతున్నారు నిపుణులు. బీట్‌రూట్‌ని బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం చాలా మంచిది. మంచి బ్రెడ్‌గా కనిపించే ఈ రెడ్ కలర్ రూట్ వెజటేబుల్ అథ్లెట్స్‌కి చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఆటలు ఆడేందుకు మంచి బలాన్నిస్తుందని చెబుతున్నారు. ఏరోబిక్స్ పనితీరుని మెరుగుపరిచి ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.

కొంతమంది బీట్‌రూట్‌ని జ్యూస్‌లా తీసుకుంటారు. మరికొందరు మామూలుగా అలానే తీసుకుంటారు. వీటిని ఎలా తీసుకున్నా వాటిలోని గొప్ప గుణాలు ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు నిపుణులు. కొన్ని పరిశోధనల్లో దీనిని తీసుకునే అథ్లెట్లు మెరుగైన పనితీరుని చూపించారని తేలింది.

బీట్‌రూట్‌లోని పోషకాలు.. బీట్‌రూట్స్‌లో నైట్రేట్, అంతోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. రెండూ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కానీ, ఎక్కువగా ప్రయోజనాలిచ్చేది నైట్రేట్స్. వీటిని తీసుకున్న తర్వాత నైట్రేట్ నోటిలో స్థానిక బ్యాక్టీరియా నైట్రేట్‌గా మార్చబడుతుంది. కడుపు ఆమ్ల పరిస్థితుల్లో నైట్రేట్ తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చబడుతుంది. ఇది రక్తప్రవాహంలో కలిసిపోతుంది.

నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విడదీస్తుంది. ఇది కండరాలకు ఆక్సిజన్‌ని మరింత త్వరగా అందిస్తుంది. కాబట్టి, వర్కౌట్ చేసేవారికి చాలా మంచిది. ఫలితంగా తక్కువ శక్తిని పనితీరు కోసం వాడతారు. అంటే ఎక్కువ సమయం శక్తి ఉంటుంది.

కొన్ని స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్స్ బీట్‌రూట్‌ని సప్లిమెంట్‌గా చెబుతున్నాయి. ఆటల సమయంలో దీనిని తీసుకోవడం వల్ల మెరుగైన పనితీరు ఉందని చెబుతున్నారు.

అయితే, కొంతమందికి బీట్‌రూట్ తీసుకుంటే కడుపులో సమస్యగా అనిపిస్తుంది. అలాంటి వారు దీనికి దూరంగా ఉంటేనే మంచిది.

నైట్రేట్లని నైట్రిక్ ఆక్సైడ్‌కి మార్చేందుకు, మీ రక్తప్రవాహంలో గ్రహించేందుకు సమయం పడుతుంది. ఏదైనా పోటికి 2, 3 గంటల ముందు తీసుకోవాలి. రెగ్యులర్‌గా దీనిని తీసుకోవడం వల్ల ఎక్స్‌ట్రా బెనిఫిట్స్ ఉంటాయి.

వీటిని తీసుకోవడం వల్ల మీ నోటిలోని బ్యాక్టీరియా కూడా దూరమవుతుంది.

ఏరోబిక్ పనితీరుపై బీట్‌రూట్, ద్రాక్ష, పుల్లని చెర్రీస్, పైన్ బెరడు సారం, శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ని పెంచుతాయని పరిశోధకులు చెబుతున్నారు. దీని వల్ల పనితీరు మెరుగ్గా అవుతుంది.

దాదాపు 110 అధ్యయనాల డేటాను పరిశీలించిన నిపుణులు వాటి ఆధారంగా నైట్రేట్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్ స్థాయిలు రక్త ప్రవాహాన్ని పెంచి వర్కౌట్ చేసేప్పుడు కండరాలకు పోషకాలు, ఆక్సిజన్ పంపిణీని పెంచుతాయని తేలింది. అథ్లెట్స్ త్వరగా శక్తిగా మారేలా చేస్తుంది.

అదే విధంగా, ద్రాక్ష, చెర్రీస్, పైన్ బెరడు సారంలోని పాలిఫెనాల్స్ బాడీలోని క్లీనత నుండి నైట్రేట్‌ని రక్షించేందుకు సాయపడ్డాయి. ఇవి శక్తిని పెంచుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచేందుకు ఎల్ సిట్రులైన్ సామర్థ్యం ఉన్నప్పటికీ, పుచ్చకాయ తీసుకోవడం వర్కౌట్ పనితీరును పెంచలేదుడు.

నైట్రేట్ రిచ్, పాలిఫెనాల్ అధికంగా ఉండే ఫుడ్స్ వ్యాయామ పనితీరుని పెంచుతుందని, ఇవి బీట్‌రూట్‌లో అధికంగా ఉన్నాయని. ఇవి పనితీరును పెంచగలవని తెలుస్తుంది. రెడ్ బచ్చలికూర, స్విస్ చార్డ్, రబ్బర్ వంటి ఇతర నైట్రేట్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ ఇలా బెనిఫిట్స్‌ని చూపించలేదు.

సప్లిమెంట్స్.. దీని తీసుకున్నప్పుడు కొంతమందికి మూత్రం ఎరుపు రంగులోకి మారుతుంది. మలం కూడా అలానే ఉంటుంది.

బీట్రూట్ కొంతమందికి కడుపులో ఇబ్బందికి కారణమవుతాయి.

లివర్ సిర్రోసిస్‌తో బాధపడేవారికి.. ఈ ఆయుర్వేద మూలికలు మేలు చేస్తాయ్..!



లివర్ మన శరీరంలో ఓ చిన్నపాటి కెమికల్ ఫ్యాక్టరీ అని అనొచ్చు. మనం తీసుకున్న ఆహారం జీర్ణం చేయడానికి కాలేయం, పేంక్రియాస్ ప్రముఖ పాత్ర పోషిస్తాయి. తిన్న ఆహారం జీర్ణం చేసిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాలను తిరిగి శరీరానికి అందించే ఫ్యాక్టరీలా లివర్ పనిచేస్తుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్ నిల్వలను ఉంచుకుంటుంది. రక్తంలో గ్లూకోజ్ మితిమీరకుండా చూస్తుంది. రక్తంలో కలిసే వ్యర్థాలను, విషయాల్యాలను బయటకు పంపిస్తుంది. ఇది సరిగ్గా పని చేస్తే..మనం మనుగడ సాధ్యం అవుతుంది. లివర్ సిర్రోసిస్ ఒక ప్రాణాంతక వ్యాధి. లివర్‌కు దానికి ఇన్‌ఫెక్షన్లు, హెపటైటిస్, మరికొన్ని రకాల జబ్బులు సోకడంతో దెబ్బతింటోంది. లివర్ దెబ్బతిన్నప్పుడు, అది తనంతట తానుగా రిపేర్ చేసుకుంటుంది. కణజాలం మచ్చలు పడేపదే సంభవిస్తే.. అది సిర్రోసిస్‌గా మారుతుంది. సిర్రోసిస్‌లో.. లివర్ రాయిలా గట్టిగా మారుతుంది. ఈ సందర్భంలో కాలేయానికి ఉండే సహజ ఆకృతి, దాని సహజమైన రంగు దెబ్బతిని జిగురు జిగురుగా, పచ్చరంగుకు మారిపోవచ్చు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 7-8 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారని ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ శరద్ కులకర్ణి అన్నారు. సిర్రోసిస్ బారిన పడినప్పుడు కాలేయాన్ని మందులతో బాగు చేయలేం. దాని తీవ్రమైన పరిణామాలను నివారించడానికి ఆయుర్వేద మూలికలు సహాయపడతాయని డాక్టర్ శరద్ కులకర్ణి అన్నారు.

లివర్ సిర్రోసిస్ ఎందుకు వస్తుంది.. దీర్ఘకాలంగా మద్యం తీసుకోవడం, హెపటైటిస్ బీ. సీ వైరస్ కారణాలతో లివర్ పూర్తిగా దెబ్బతింటుంది. అది చేయాల్సిన పనులను ఏదీ చేయదు. దీన్నే సిర్రోసిస్ అంటాం. ఎలాంటి లక్షణాలు ఉంటాయి..? పొట్ట కుడి వైపున నొప్పి, వికారం, వాంతులు ఉంటాయి.

కీళ్ల నొప్పుల వేధిస్తాయి. ఒంటిపై భాగంలో రక్తనాళాలు సాలెడు ఆకృతిలో బయటకు కనిపించడం.

దీర్ఘకాలం పాటు ఆకలి లేకుండా బాగా నీరసంగా, నిస్సత్తువగా ఉంటుంది

పొట్టలో విపరీతంగా గ్యాస్ సమస్య వేధిస్తుంది

కళ్లు పసుపురంగులోకి మారతాయి.

ఈ లక్షణాలు కనిపించినప్పుడు డాక్టర్‌ను సంప్రదిస్తే అల్ట్రాసౌండ్ అబ్డామిన్, లివర్‌ఫంక్షన్ టెస్ట్ వంటివి చేసి, సమస్య ఉందా, లేదా అన్నది నిర్ధరిస్తారు.

కలబంద, ఉసిరి.. కలబం, ఉసిరి రసం.. సిర్రోసిస్ నుంచి కాలేయ సమస్యని నియంత్రించడంలో ప్రయోజనకరంగా ఉంటాయి. లివర్ సిర్రోసిస్‌తో బాధపడే వారు.. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో 5-5 మిల్లీలీటర్ల కలబంద, ఉసిరి రసం తాగాలని డాక్టర్ శరద్ కులకర్ణి సిఫార్సు చేశారు.

త్రిఫల.. త్రిఫలాలు అంటే.. ఉసిరికాయ, తానికాయ, కరక్కాయ. ఈ చూర్ణానికి యాంటీ ఏజింగ్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికం. దీనిలోని ఔషధ గుణాలు.. కాలేయానికి మేలు చేస్తాయి. రోజూ రాత్రి గోరువెచ్చని నీళ్లలో త్రిఫల చూర్ణం కలిపి తీసుకుంటే.. కాలేయం దెబ్బతినడం తగ్గుతుంది.

అర్జున చెట్టు బెరడు.. అర్జున చెట్టు ప్రతి భాగంలోనూ ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఎన్నో ఏళ్లుగా అర్జున చెట్టు బెరడును అనేక అనారోగ్యాల చికిత్సలో వాడుతున్నారు. ఇది లివర్ సిర్రోసిస్ తీవ్రమైన లక్షణాలను తగ్గించడానికి సహాయపడుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఉదయం, రాత్రి.. అర గ్లాస్ అర్జున చెట్టు బెరడు టీ తాగితే.. లివర్ దెబ్బతినడం తగ్గుతుంది.

తులసి.. తులసి ఆకుల్లో హెపాటో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కాలేయం దెబ్బతినకుండా కాపాడతాయి. లివర్ సిర్రోసిస్‌తో బాధపడే వారు తులసి ఆకు తిన్నా, తులసి టీ తాగినా మేలు జరుగుతుందని అయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. లివర్ సిర్రోసిస్ స్టేజ్‌కు రాకుండా.. లివర్‌ను సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. వాకింగ్ వంటి వ్యాయామాలు చేస్తూ బరువును ఎప్పుడూ నియంత్రించుకోవడం. ఆల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండాలి. మందులు వాడేటప్పుడు డాక్టర్‌ను సంప్రదించి మాత్రమే తీసుకోవాలి. సొంతవైద్యం చాలా ప్రమాదకరం. అన్ని పోషకాలు ఉండే సమతులాహారం తీసుకోవాలి. క్రమ పద్ధతిన ఆహారం తీసుకోవాలి. కొవ్వు పదార్థాలు తగ్గించాలి. గాలి, దుమ్ము, కలుషిత నీటితో వచ్చే ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండాలి.

తేనెని ఇలా తీసుకుంటే బరువు తగ్గుతారట..

తేనె.. ఎన్నో రోజులుగా దీనిని ఇండియన్ డైట్‌లో వాడే ఈ తేనెలో ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. సాధారణంగా స్వీట్‌గా ఉండే ఈ తేనెని తినడానికి పెద్దలు మాత్రమే కాదు. చిన్న పిల్లలు కూడా ఇష్టపడతారు. అయితే, దీని వల్ల బరువు కూడా తగ్గుతారని చెబుతున్నారు.

తేనెలో ఎన్నో రకాలు.. తేనె అనగానే అన్ని తేనెలు ఒకేలా ఉండవు. ఇందులోనూ కొన్ని రకాలు ఉంటాయి. అవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో గార్సినోయా కంబోజియాతో కూడిన తేనె చాలా మంచిది. బరువు తగ్గడంలో ఈ తేనె మీకు అద్భుతంగా పనిచేస్తుంది. రోజంతా శక్తిని అందించి జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇందుకోసం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తీసుకోచ్చు.

తేనెని ఎన్నో విధాలుగా.. ఇంట్లో స్వీట్స్ చేసేటప్పుడు ఇప్పుడంటే చాలా మంది పంచదార, కండెన్స్‌డ్ మిల్క్ ఇతర పదార్థాలు వాడుతున్నారు. కానీ, నిజానికి పూర్వకాలంలో ఎక్కువగా తేనెని వాడేవారు. తేనె వాడడం వల్ల సహజంగానే ఫుడ్ జిఐమ్కుకి తీపి పెరుగుతుంది. అందుకే, దీంతో హ్యాపీగా తీపి పదార్థాలు చేసుకుని తినేవారు.

తేనెలో పోషకాలు.. తేనె ఓ సహజ స్వీటెనర్. ఇందులో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ కూడా శరీరానికి చాలా మంచిది. చక్కెరని వాడే బదులు ఆ ప్లేస్‌లో తేనె వాడితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు పొందుతారు.

చక్కెరతో పోల్చితే తేనెలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అంటే మొత్తానికే కేలరీలు ఉండవని కాదు. కానీ, చక్కెర బదులు తేనె తీసుకుంటే తక్కువ కేలరీలు తీసుకున్నట్టు. అందుకే, చక్కెర బదులు దీనిని తీసుకోవచ్చు. కాఫీ, హెర్బల్ గ్రెయిన్స్, టీ, స్వీట్స్.. ఇలా ఏటిలో దేనిలో అయినా చక్కెరకి బదులు తేనెని కలిపి తీసుకోవడం వల్ల అదనపు లాభాలు ఉంటాయని చెబుతున్నారు.

పరగడపున తీసుకుంటే... తేనె పరగడపున తీసుకోవడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ అని చెబుతారు నిపుణులు. ఆకలి కోరికలు తీర్చడానికి, ఆకలిని కంట్రోల్ చేసేందుకు తేనెని తీసుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల కేలరీల భయం ఉండదు. దీంతో బరువు పెరుగుతారన్న టెన్షన్ ఉండదు.

బరువు తగ్గేందుకు.. బరువు పెరగడంలో ముఖ్య కారణాల్లో ఒకటి ఎక్కువగా చక్కెర తీసుకోవడం. చక్కెరని ప్రాసెస్ చేసి చేస్తారు. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు. అందుకే దాని బదులు తేనె వాడడం వల్ల బరువుని కంట్రోల్ చేసుకోవచ్చు.

గ్రీన్ టీ.. బరువు తగ్గించడంలో గ్రీన్ టీ మెరుగ్గా పనిచేస్తుందని అందరికీ తెలిసిందే. బరువు తగ్గాలంటే చాలా మంది గ్రీన్ టీ తీసుకుంటారు. ఇందులో ఓ చెంచా తేనె కలిపి తీసుకుంటే త్వరగా బరువు తగ్గుతారు. అయితే, గుర్తుపెట్టుకోండి గోరువెచ్చగా ఉన్నప్పుడు మాత్రమే తేనె కలపాలని గుర్తుపెట్టుకోండి.

జీర్ణవ్యవస్థకి మేలు.. తేనె జీర్ణవ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. కారణం, ఆహారంలోని కార్బొహైడ్రేట్స్‌ని డెల్యూట్ చేయడం వల్ల జీర్ణమయ్యేందుకు సాయపడే ఎన్నో ఎంజైమ్స్ ఈ తేనెలో ఉంటాయి. రాత్రి భోజనం చేశాక ఓ టీ స్పూన్ తేనె తీసుకుంటే జీర్ణ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది. జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

శక్తిని పెంచి.. మీ శరీర శక్తిని పెంచడంలో తేనె అద్భుతంగా పనిచేస్తుంది. అందుకే చాలా మంది దీనిని వర్కౌట్‌కి ముందు తీసుకుంటారు. దీని వల్ల శక్తి పెరుగుతుంది. వర్కౌట్‌కి ముందు, వర్కౌట్ చేసే సమయంలో తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఎక్సర్‌సైజ్ చేస్తారు ఎక్కువ లాభాలు ఉంటాయి.

తేనెలో సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఇది తృప్తినిస్తుంది. అంతేకాదు, దీనిని తీసుకోవడం వల్ల జంక్ ఫుడ్ తినాలన్న కోరికలు తగ్గుతాయి. దీని వల్ల ఎక్కువగా తినరు.

ఎంత తినాలి.. తేనెలో విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. రా హనీ తీసుకోవడం వల్ల జీవక్రియ వేగంగా మారి కొవ్వు కరుగుతుంది. కేలరీలు బర్న్ కావాలంటే ఉదయం, పడుకునే ముందు ఓ స్పూన్ పరిమాణంలో తేనె తీసుకుంటే మంచిదని చెబుతున్నారు.

తేనె మంచిదే అయినప్పటికీ, దీనిని ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుపెట్టుకోండి. రోజుకి ఓ స్పూన్ తేనె మాత్రమే మంచిది.

మూడ్ స్వింగ్ సమస్యలతో బాధపడుతున్నారా? ఈ ఆహారాలతో చెక్!

వేసవి కాలం రాక ముందే భారతలో వాతావరణంలో వేడి తీవ్రత పెరిగిపోతోంది. అంతేకాకుండా చాలా మంది చెమటలు పట్టడం వల్ల తరచుగా చికాకు సమస్యల బారిన పడుతున్నారు. అంతేకాకుండా చర్మంపై సమస్యలు కూడా వస్తున్నాయి. అయితే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఆహారంలో పలు రకాల మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఫ్రూట్ డ్రింక్స్ కూడా ఎక్కువగా తాగాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల స్కిన్ హెల్తీగా ఉండడమే కాకుండా అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయి.

ఈ క్రమంలో మానసిక స్థితి సమస్యలు కూడా వస్తూ ఉంటాయి. దీంతో ఎలాంటి ఆహారాలు తినాలనిపించదు. అయితే ఇలాంటి సమస్యలు రావడానికి ప్రధాన కారణాలు శరీరంలో సెరోటోనిన్ అనే మూలకం లోపాలు ఉండడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండడానికి తప్పకుండా ఆహారంలో అమినో

యాసిడ్ ఎక్కువగా ఉండే వాటిని తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవడం వల్ల సెరోటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. అంతేకాకుండా మానసిక స్థితిని స్థిరంగా ఉంటుంది.

ఆహారంలో ఈ మార్పులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది:

ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఆహారంలో అరటిపండ్లను తీసుకోవడం వల్ల ట్రిప్టోఫాన్ శరీరానికి లాభించి.. అన్ని రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే అరటిపండు తినడం వల్ల మూడ్ బాగుంటుంది. అంతేకాకుండా నిద్ర లేమి సమస్యలు కూడా దూరమవుతాయి. అయితే అరటి తీసుకునే క్రమంలోనే ఆహారంలో బాదంను చేర్చుకుంటే శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. బాదంపప్పులో ఫోలేట్, మెగ్నీషియం పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి వీటిని తినడం వల్ల సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది.

అంతేకాకుండా పైనాపిల్‌లో కూడా ట్రిప్టోఫాన్, బ్రోమెలిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఈ ప్రోటీన్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. కాబట్టి వాటిని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ప్రతి రోజూ తీసుకుంటే శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. అంతేకాకుండా ఈ క్రమంలో సోయా ఉత్పత్తులను తీసుకోవడం మూడ్ స్వింగ్ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చని చెబుతున్నారు.

వేగంగా బరువు తగ్గాలంటే.. మీ డైట్‌లో ఈ ఫుడ్స్ చేర్చాల్సిందే..!

నేటికాలంలో చాలామంది ఊబకాయంతో బాధపడుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. దీనంతటికి కారణం జీవనశైలి. అయితే బరువును తగ్గించుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తుంది. చాలా విషయాల్లో శ్రద్ధ తీసుకోవాలి. అలాగే కడుపు మార్చుకోవల్సిన అవసరం లేదు. బరువును అదుపులో ఉంచుకుంటూ తగిన విధంగా ఆహారాన్ని ప్లాన్ చేసుకుంటే సరిపోతుంది. తినేటప్పుడు, తాగేటప్పుడు బరువు తగ్గడం గురించి ఒకసారి ఆలోచించాలి. కానీ ఆచరణలో వచ్చినప్పుడు మాత్రం ఎంతమంది దానికి కట్టుబడి ఉంటున్నారన్నదానిపై బరువు నియంత్రణలో ఉంటుంది.

బరువు తగ్గడానికి సాధారణంగా తక్కువ కేలరీలు తినడం, లేదా వ్యాయామం ద్వారా ఎక్కువ కేలరీలు బర్న్ చేయడం మంచిది. బరువును తగ్గించే ఎన్నో రకాల ఆహారాలు ఉన్నాయి. వాటిని నెగెటివ్ కేలరీలు అని పిలుస్తారు. ఈ నెగెటివ్ కేలరీలు ఉన్న ఫుడ్స్ తీసుకుంటే శరీరంలోని కొలెస్ట్రాల్ బర్న్ అవుతుంది. బరువు తగ్గడానికి మీరు మీ డైట్ లో చేర్చుకోవల్సిన కొన్ని నెగటివ్ క్యాలరీలు ఉన్నాయి. అవేంటో చూద్దాం.

బరువు తగ్గడానికి నెగటివ్ కేలరీల ఆహారాలు తినండి:

1. బెర్రీలు: బెర్రీలలో సి, కె, మాంగనీస్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే బ్లూ బెర్రీస్, స్ట్రాబెర్రీస్, కోరిందకాయలతో సహాయపడతాయి. అరకప్పు బెర్రీలలో కేవలం 32కేలరీలు మాత్రమే ఉంటాయి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, అధిక ప్రోటీన్ కంటెంట్ కారణంగా, వాటిని నెగెటివ్ కేలరీల ఆహారాలుగా సూచిస్తారు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనలను రక్షించడంలో సహాయపడతాయి.

2. పుట్టగొడుగులు: పుట్టగొడుగులతో చేసిన వంటకాలు రుచిగా ఉంటాయి. ఒక కప్పు పుట్టగొడుగులలో కేవలం 15 కేలరీలు మాత్రమే ఉంటాయి. వీటిలో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇది పాల ఉత్పత్తులతో పాటు తీసుకుంటే కాల్షియం జీర్ణం అవుతుంది. అంతేకాదు పుట్టగొడుగులల్లో బి విటమిన్లు అధిక మోతాదులో ఉంటాయి. ఇవి మానసిక స్థితిని పెంచడంతోపాటు దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి.

3. క్యారెట్లు: 100 గ్రాముల క్యారెట్‌లో దాదాపు 41 కేలరీలు ఉంటాయి. కొలెస్ట్రాల్, సంతృప్త కొవ్వులు తక్కువగా ఉంటాయి, మీరు రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లయితే మీకు క్యారెట్లు ఎంతో ప్రయోజరకరంగా ఉంటాయి. క్యారెట్‌లు డైటరీ ఫైబర్‌కి మంచి మూలం. వీటిలో పొటాషియం, మాంగనీస్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె కూడా అధికంగా ఉంటాయి.

4. దోసకాయ: దోసకాయలో అధిక నీటి కంటెంట్ ఉంటుంది. మన శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటాయి. దోసకాయలలోని అధిక నీటి కంటెంట్ ఉండటం వల్ల శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు, ప్రకోప (పేగు సిండ్రోమ్ ఉన్నవారికి మంచి పోషకాహారం. 100 గ్రాముల దోసకాయలో కేవలం 15 కేలరీలు మాత్రమే ఉంటాయి.

5. టమోటాలు: 100 గ్రాముల ఈ రుచికరమైన టమోటాల్లో కేవలం 19 కేలరీలు మాత్రమే

ఉంటాయి. ఇందులో పొటాషియం, విటమిన్ సి , న్యూట్రిషియన్ ఫైబర్ యొక్క గొప్ప మూలం. టొమాటోలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడతాయని ఎన్నో అధ్యయనాల ద్వారా నిరూపించబడింది. అంతేకాకుండా, వాటిలో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది %ఖఎ% కిరణాల నుంచి చర్మం దెబ్బతినకుండా కాపాడుతుంది.

6. బ్రోకలీ: 100 గ్రాముల బ్రోకలీలో దాదాపు 34 కేలో కేలరీలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఎ కంటెంట్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. ఎముకలను ధృఢంగా ఉంచుతుంది. బ్రోకలీలో ఉండే ఫోలిక్ యాసిడ్ ఐరన్ రక్తహీనతను నివారించడంలో సహాయపడతాయి. బ్రోకలీలో కెంప్ఫెరోల్ అని పిలువబడే ఫ్లేవనాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ ఉంటాయి.

7. యాపిల్స్: యాపిల్స్‌లో 100 గ్రాములకు 50 కేలరీలు ఉంటాయి. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. యాపిల్స్‌లో పెక్టిన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది కరిగే ఫైబర్. బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. యాపిల్స్‌లోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకం సమస్యను నివారించడంలో సహాయపడుతుంది.

టీడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పరవాడ,(విశాఖ సమాచారమ్): పెందుర్తి ఆర్కే ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి అధ్వర్యంలో గురువారం టిడిపి ఉత్తరాంధ్ర పట్టుభద్రుల అభ్యర్థి వేపాడ చిరంజీవి ని నియోజకవర్గ కార్యకర్తల నాయకులకు పరిచయం కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో జగనన్న లేఔట్లలో ఇల్లు నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీషాను జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు తదితరులు కలిసి జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారుల సమస్యలపై చర్చించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జనసేన పార్టీ అధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల పలు సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. జగనన్న లేఔట్ లో రోడ్లు, సీసీ, విద్యుత్, మురుగునీటి పారుదల కాలువల తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఇస్తున్న రూ 1.80 లక్షల రూపాయలు పునాదులకే సరిపోవటం లేదని లబ్ధిదారులు వాపోయారన్నారు. ప్రస్తుతం పెరిగిన కూలి రేట్లు, భవన నిర్మాణ మెటీరియల్ ఇనుము, సిమెంట్, ఇసుక, రాయి, ఇటుక బెడ్డ తదితర వాటి ధరలు పెరిగిన కారణంగా ప్రభుత్వం ఇచ్చిన మొత్తం పునాదులకే సరిపోతుందన్నారు. ఇంటి నిర్మాణం పూర్తి చేయాలంటే దాదాపు 5 నుండి 6 లక్షల రూపాయలు అవసరమని లబ్ధిదారులు తమతో చెప్పారన్నారు. అందుకే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇసుక, ఇనుము, సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని కోరారు. అలాగే పార్వతీపురం మున్సిపాలిటీకి సంబంధించి గతంలో కోసం ఎల్ల కోసం 1488 మంది రూ.25, 50లు చొప్పున డిడి రూపంలో చెల్లించారన్నారు. అందులో 768 మందికి ఇల్లు ఇచ్చారన్నారు. మిగతా 720 మందికి ఇల్లు, కానీ డబ్బులు కానీ ఎంతవరకు చెల్లించలేదన్నారు. వారికి సుమారుగా 2.30 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి లక్ష్మీషా తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

బ్యాలెట్ బాక్స్ లను పరిశీలించిన డి ఆర్ ఓ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): శాసన మండలి ఎన్నికలకు వినియోగించేందుకు కలెక్టర్ కార్యాలయ వికలాంగుల స్పందన హాల్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్ లను జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు గురువారం పరిశీలించారు. పోలింగ్ కు అవసరమైన సామాగ్రి సిద్ధం చేసే ఏర్పాట్లపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లు భద్రపరిచేందుకు సెల్లార్ లో ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక స్ట్రాంగ్ రూం పనులను పరిశీలించారు.

పార్వతీపురంలో రమాప్రభ ప్రచారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి (పిడిఎఫ్) డాక్టర్ కొరెడ్ల రమాప్రభ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని పార్వతీపురం నియోజకవర్గం జిల్లా నాయకులు గొర్లి వెంకటరమణ,పట్టణ ప్రజా సంఘాల నాయకులు బంకురు సూరిబాబు,సంబాన చిన్నల అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల కలిసి ప్రచారం చేసారు.ఇందులో భాగంగా మూడవ వార్డులో పట్టబద్రుల్లో కలసి ప్రచారం చేసారు. మెరుగైన విద్య,వైద్యం ఉపాధి,ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి కొరకు ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కొరెడ్ల రమాప్రభ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలపై కేంద్రం దృష్టి సారించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోషల్ మీడియాలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఫిర్యాదు చేయమన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే హామీలను నమ్ముకున్న ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్ జిర్లించుకోలేక ప్రశ్నించే వారిపై దాడులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలుగు దేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వైసిపి పార్టీ అధికారంలోకి రావడానికి అమలకు సాధ్యం కానీ అనేకమైన హామీలను ఇచ్చి వాటిని మరిచిపోయి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విఫలమై ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పాలన చేతకాక ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై దాడి చేస్తూ సమస్యల నుండి పారిపోతుందని ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక ఆదాయం సమకూర్చలేక నిరుద్యోగ సమస్యను తీర్చలేక అప్పుల కోసం తిప్పలు పడుతుందని ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలపై పన్నుల భారం వేస్తున్నారని దీన్ని ప్రశ్నించే రాజకీయ పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని తెలుగు దేశం పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని పోలీసులను అడ్డం పెట్టుకొని తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలను వేధిస్తూ అక్రమ కేసులు రుద్ది జైలుకు పంపుతున్నారని ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న ముఖ్యమంత్రి తుగ్లక్ చర్యలు లా ఉన్నాయని తుగ్లక్ మారి సైకోగా వ్యవహరిస్తున్నారని గతంలో ఎన్నడూ లేనివిధంగా పాలన సాగిస్తున్నారని రెండు లక్షల ఆరవై వేల కోట్లు 2019 నాటికి ఉంటే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జగన్ రెడ్డి అప్పులు మూలంగా పది లక్షల కోట్లకు చేరుకుందని ప్రతి పౌరుడు పై తలసరి రెండు లక్షలు నెత్తిన రుద్దే పరిస్థితి కనపడుతుందని వెంకటరావు విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం చట్ట ప్రకారం పోలీస్ యంత్రాంగం పారదర్శకంగా పని చేయవలసిన వ్యవస్థను జగన్ రెడ్డి ఆదేశాలతో వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని రాష్ట్రంలో అన్ని వ్యవస్థలో బ్రష్టు పెట్టాయని ప్రశ్నించే వారి గొంతుకులు నొక్కుతున్నారని అన్యాయానికి గురైన బాధితులకు న్యాయం చేయవలసిన పోలీసులు తిరిగి వారి పైన కేసులు బనాయించి సాక్షాత్తు పోలీసులే కేసులు పెట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు దుర్వినియోగం చేస్తున్నారని ఇది మమ్మాటికి జగన్ రెడ్డి పాలనలోనే చూస్తున్నామని ఇప్పటికైనా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు దోపిడీలు హత్యలు మానభంగాలు హత్య రాజకీయాలు గంజాయి వ్యాపారం భూదందాలు వంటివి భవిష్యత్తులో జరక్కుండా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకొని సైకో జగన్ రెడ్డి పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించాలని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి పౌర హక్కులను కాపాడాలని వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

గిరిజన విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆదివాసీ ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోని మరణాలకు, శిశు మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ శ్రీమతి పాచిపెంట శాంతకుమారిలి డిమాండ్ చేశారు. గురువారం అరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నందుఅత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు.

ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో హెల్త్ వాలంటీర్లు లేక విద్యార్థులు మృతి చెందుతున్న ప్రభుత్వంకాని ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించ చారు. గత ప్రభుత్వంలో ప్రతి పాఠశాలలో ఏఎన్ఎం, వసతి గృహాల్లో ఆశావర్కర్లను అప్పటి ప్రభుత్వం నియమించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు వారి పర్యవేక్షణలో చదువుకునే పిల్లల భద్రత ఉండేది. ఇప్పటి ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చాక చదువుకునే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను గాలికి వదిలేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెల్త్ వాలంటీర్లను నియమించి ఆయా మరణాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో పౌష్టికాహార లోపం రక్తహీనత వలన అధికంగా శిశు మరణాలు జరుగుతున్నాయని, హాస్పిటల్స్ లో వైద్యుల కొరత వలన గర్భిణీల ప్రసవానికి ఇబ్బందులు తలెత్తే ఇటీవల కాలంలో సుమారు 300 మంది శిశు మరణాలు జరిగాయని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ, వైద్య శాఖ, విద్యాశాఖ మంత్రివర్యులు స్థానిక జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులు శిశు మరణాలపై బాధ్యత వహించి అత్యవసర సమీక్ష ద్వారా సమస్య పరిష్కార మార్గం చర్చించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మొస్క ప్రేమ్ కుమార్ అరకు వేలి మండల అధ్యక్షుడు బోయి మోహన్ రావు అరకు వేలి మండల ప్రధాన కార్యదర్శి కెట్టి భగత్ రాం దుంబ్రిగూడ ప్రధాన కార్యదర్శి తడబారికి భీమారావు పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆఫీస్ ఇంచార్జ్ జంపారంగి వెంకట బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సభలో ప్రజా ప్రతినిధులు సమస్యలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ కారణంగా ఎటువంటి తీర్మానాలు చెయ్యలేదు. సభ లో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలు సభ దృష్టికి తీసుకుని రాగా మండల అధికారులు వాటికి సూటిగా సమాధానాలు చెప్తూ సభను కొనసాగించారు. ముఖ్యంగా ఆర్%డ%బి రోడ్లు,జగనన్న హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు,అసంపూర్తిగా వున్న అంగన్వాడి భవనాలు విషయమై సభ్యుల ప్రశ్నలు అడగగా ఎంపీపీ అధికారులకు పలు సూచనలు చేసి సమాధానం చెప్పడం జరిగింది.ఈ సమావేశానికి రెవెన్యూ అధికారులు గైర్హాజరు కావడం పై వివరణ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హెమసుందర్రావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు ,వైస్ ఎంపిపిలు బంధం నాగేష్, బూస అప్పలరాజు, ఏ. ఓ ఆశా, సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు , మండల వ్యవసాయ సలహామండలిఅధ్యక్షులు కోన రామారావు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో కెరీర్ గైడెన్స్ శిక్షణ

అచ్యుత పురం, (విశాఖ సమాచారమ్): పారిశ్రామిక రంగం 4.0 విధానానికి అనుగుణంగా యువత నైపుణ్య కోర్సులను ఎంపిక చేసుకోవాలని ఇండియన్ మారిట్కెన్ యూనివర్సిటీ అధ్యాపకుడు, కెరీర్ గైడన్స్ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ మళ్ల జోగారావు పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) సమావేశం హాలులో జరిగిన కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పారిశ్రామిక రంగం ఆటోమేషన్ దిశలో పయనిస్తుందని, కాబట్టి అందుకు అనుగుణంగా యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. విద్యా జీవితంలో సంపాదించే ప్రతి అర్హత కెరీర్‌లో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు వెలుగు దీపమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ సహజ సిద్ధమైన సామర్థ్యం, యోగ్యత ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతూ స్వూల దేశీయోత్పత్తిలో సేవా రంగం వాటా ఏటేటా పెరుగుతుందన్నారు.

పదవతరగతి నుంచి పీజీ, బి.టెక్ విద్యార్థులు స్కిల్స్ అభివృద్ధి సాధనకు ఎంఎస్ఎంఈగను సంప్రదించాలని పిలుపునిచ్చారు. సాధారణ విద్యతోపాటు వృత్తి స్కిల్స్ ఉన్న వాళ్లకు సత్వర ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. డిప్లొమా అనంతరం ఏ కోర్సులను అభ్యసించాలన్న విషయంగా సమగ్రంగా డాక్టర్ జోగారావు వివరించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు ఎన్వైకె కార్యక్రమాలు వివరించారు, ఇండియన్ మెరైట్కెన్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జోగారావు 10 వ తరగతి, ఇంటర్ , డిగ్రీ , పీజీ, బిటెక్ తర్వాత ఉపాధి కల్పన, ఉన్నత విద్య కు అవసరమైన సమాచారాన్ని వివరించారు. ఎన్వైకె రాష్ట్ర సలహా కమిటీ సభ్యుడు కాంత్రిగుల వెంకటరమణ మాట్లాడుతూ కెరీర్ లో ఉన్నత స్థానాలు చేరుకోవడానికి అర్హత, వినియోగదారుల రక్షణ చట్టాలు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలిపారు. ఈ సదస్సులో ఎంఎస్ఎంఈ కన్సల్టెంట్ ఎం.కాలేజ్, మానవ వనరులు విభాగం ఎగ్జిక్యూటివ్ షమ్మీ షేక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పర్యటించనున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామి

విజయనగరం: విజయనగరం జిల్లాలో శ్రీ శంకర భాగవత్పాదాచార్య పరంపరాగత మూలామ్నాయ సర్వజ్ఞ పీఠ శ్రీ కంచి కామ కోటి పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ శంకరాచార్య శ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పర్యటించనున్నారని ఎస్సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు .ఈనెల 26వ తేదీన సాయంత్రం 5 గంటలకు శంకరమఠంలో స్వామివారి అనుగ్రహభాషణం ఉంటుందని , 27వ తేదీన ఉదయం 7 గంటల నుంచి తొమ్మిది గంటల వరకు రామనారాయణంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవచ్చని, ఉదయం 10 గంటలకు శ్రీ మహా త్రిపుర సుందరి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి అభిషేకం, పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు . అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామి వారు శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం సందర్శిస్తారని అన్నారు .28వ తేదీ ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు త్రికాల పూజ అనంతరం తీర్థ వితరణ ఉంటుందని అన్నారు.

ఆంధ్రా షెల్లీ దేవులపల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి (ఫిబ్రవరి 24)

దేవులపల్లి కృష్ణశాస్త్రి తెలుగు కవి. తెలుగు భావ కవితా రంగంలో కృష్ణశాస్త్రి ఒక ముఖ్య అధ్యాయం. ఆయన రేడియాలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు . 1929 లో రవీంద్రనాథ టాగూరును కలసిన తరువాత ఆయన కవిత్వంలో భావుకత వెల్లివిరిసింది. 1945లో ఆకాశవాణిలో చేరి అనేక పాటలు, నాటికలు రచించారు .

దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రావు వారి చంద్రపాలెం అనే గ్రామంలో ఒక పండిత కుటుంబంలో 1897 నవంబరు 1న జన్మించారు . వీరి తండ్రి, పెదతండ్రి గొప్ప పండితులు. వారింట్లో నిరంతరం ఏదో సాహిత్యగోష్ఠి జరుగుతూ ఉండేది. కృష్ణశాస్త్రి చిన్న వయసునుండే రచనలు ఆరంభించారు . పిఠాపురం హైస్కూలులో ఈయన విద్యాభ్యాసం సాగింది. పాఠశాలలో తన గురువులు కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం ఆంగ్ల సాహిత్యంలో తనకు అభిరుచి కల్పించారని దేవులపల్లి చెప్పుకున్నారు . 1918లో విజయనగరం వెళ్ళి డిగ్రీ పూర్తి చేసి తిరిగి కాకినాడ పట్టణం చేరారు . పెద్దాపురం మిషన్ హైస్కూలులో ఉపాధ్యాయవృత్తి చేపట్టారు .

ఆ కాలంలో వ్యావహారిక భాషావాదం, బ్రహ్మసమాజం వంటి ఉద్యమాలు ప్రబలంగా ఉన్నాయి. కృష్ణశాస్త్రి తన అధ్యాపక వృత్తిని వదలి బ్రహ్మసమాజంలో చురుకుగా పాల్గొన్నారు . అదే సమయంలో సాహితీ వ్యాసంగం కూడా కొనసాగించారు . 1920లో వైద్యంకోసం రైలులో బళ్ళారి వెళుతూండగా ప్రకృతినుండి లభించిన ప్రేరణ కారణంగా "కృష్ణపక్షం కావ్యం" రూపు దిద్దుకొంది. 1922లో భార్యా వియోగానంతరం అతని రచనలలో విషాదం అధికమయ్యింది.

తరువాత మళ్ళీ వివాహం చేసుకొని, పిఠాపురం హైస్కూలులో అధ్యాపకునిగా చేరారు . కాని పిఠాపురం రాజుగారికి కృష్ణశాస్త్రి భావాలు నచ్చలేదు. కృష్ణశాస్త్రి ఆ ఉద్యోగం వదలి బ్రహ్మసమాజంలోను, నవ్య సాహితీసమితిలోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు . ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు . పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు . సంఘ సంస్కరణా కార్యక్రమాలు నిర్వహిస్తూనే "ఊర్వశి" అనే కావ్యం వ్రాశారు .

1933-41 మధ్య కాలంలో కాకినాడ కాలేజిలో తిరిగి అధ్యాపక వృత్తిని చేపట్టారు . 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో మల్లీశ్వరి చిత్రానికి పాటలు వ్రాశారు . తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించారు . 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు ..

భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టారు. సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించారు. అతిత మధురమైన కృష్ణశాస్త్రి సాహిత్యం ఇక్షురసార్ద్రవం వంటిదని శ్రీశ్రీ శ్లాఘించారు. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం - కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. ఆత్మ నివేదన, ఆరాధన గల భక్తిగీతాలు కూడా అనేకం. రాజమకుటం, సుఖదుఃఖాలు, కలిసిన మనసులు, అమెరికా అమ్మాయి, గోరింటాకు మొదలైన చిత్రాల్లో 170 పాటలు మాత్రమే రాసిన కృష్ణశాస్త్రి, ఈ పన్నెండుగురుగు పద నిర్దేశకుల్లోనూ తక్కువ పాటలు రాసిన కవి.

'భక్త ప్రహ్లాద (1931)'తో ప్రారంభమైన తెలుగు సినిమా పాట ఎనభయ్యో పడిలో అడుగుపెట్టింది. ఈ ఎనిమిది పదుల కాలంలో సుమారు 400 మంది కవులు దాదాపు 34 వేల పాటల్ని (అనువాద గీతాల్ని మినహాయించి) రాశారు.

గొప్ప వక్తగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా పేరుపొందిన కృష్ణశాస్త్రి గొంతు 1963లో అనారోగ్య కారణంగా మూగవోయింది. కాని అతని రచనా పరంపర కొనసాగింది. అతనికి అనేక సన్మానాలు ప్రశంసలు లభించాయి. 1980 ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు .

1975లో ఆంధ్ర విశ్వవిద్యాలయం-కళాప్రపూర్ణ అవార్డు తో ఏరిని గౌరవించింది. 1976 లో భారత ప్రభుత్వం చే పద్మ భూషణ్ ను అందుకున్నారు. 1978 లో ఏరు -సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

- పన్నులు సకాలంలో చెల్లించండి - నగర అభివృద్ధికి తొడ్పడండి
- చెత్తను తడి-పొడిగా విభజించి మునిసిపల్ వర్కర్లకు అందచేయండి
- ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం
- సకాలంలో యూజర్ చార్జీలు చెల్లించండి- నగర శుభ్రతకు తొడ్పడండి

కాకినాడ నగర పాలక సంస్థ

mlrmeduso@gmail.com
ముద్దాడ లక్ష్మీ రఘుపతినాయుడు ఎడ్యుకేషనల్ సొసైటీ
MLR నాయుడు డిగ్రీ కాలేజ్ నరసన్నపేట
MLR నాయుడు జూనియర్ కాలేజ్, నరసన్నపేట
MLR నాయుడు దూర విద్యాకేంద్రం

కరస్పాండెంట్/ సెక్రటరీ :
L.N. Dr. ముద్దాడ బాల భూపాలనాయుడు
నరసన్నపేట, 9966695649

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కావుడా), కాకినాడ

- కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, సామర్లకోట, పిఠాపురం, పెరవలి, తుని మున్సిపాలిటీలు మరియు గొల్లప్రోలు, పిఠాపురం నగర పంచాయితీలతో మొత్తం 7 యు.లు మరియు 21 మండలాల్లోని (ఇ.జె.పి.ఎస్.బి.ఆర్ మరియు సబ్ స్టేషన్ పరియా మినహా) మొత్తం 350 గ్రామాలలో 2610.02 చ.కి.మీ.లు పరిధి కలిగి ఉన్నది.
- కాకినాడ జిల్లాలో కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ప్రజాకాలుష్యమైన అభివృద్ధి కొరకు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయబడుచున్నది.
- ఎల్.ఆర్.ఎస్. పథకములో ఇప్పటివరకు 397 అనధికార లేఔటుల్లు క్రమబద్ధీకరించి సుమారు 909 ప్లాట్లు క్రమబద్ధీకరించబడినవి.
- అనధికార లేఔటుల్లలో స్థలములు కొనుగోలు చేయవద్దని మనవి. లేఔటులలో స్థలములలో భవన నిర్మాణములు జరుపుకోవలెను.

రాగిరెడ్డి చంద్రకళాదీప్తి
చైర్‌పర్సన్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కావుడా)

ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హార్దిక శుభాకాంక్షలు
శ్రీసాయి సింహాద్రి హాస్పిటల్
కార్డు ఎదురుగా, మెయిన్‌రోడ్, పార్వతీపురం
కన్సల్టెంట్ డాక్టర్స్:

డా॥ పి.కమలకుమారి ఎం.బి.బి.ఎస్., ఎం.ఎస్., స్త్రీ ప్రసూతి వైద్యనిపుణులు(జి.డి.జి)
డా॥ పి.రవికుమార్ ఎం.బి.బి.ఎస్., ఎం.డి., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్

THE ONLY AUTHORISED TRAVELS IN GAJUWAKA
Padmodaya TRAVELS
Since 1990
Prop : Chikka Satyanarayana
DOMESTIC & INTERNATIONAL FLIGHT TICKETS
9949 776 999
9848 776 999
9348 776 999
Authorised E.Co.Railway
Andhra Pradesh TOURISM
3, Mangalagiri Complex, New Gajuwaka, Visakhapatnam - 530026
e-mail : padmodayatravels@gmail.com 0891 775 6669/ 295 6669

శ్రీ మారుతి విద్యా పీఠం
ఆగమ పండిట్, అర్చక ఎగ్జామినర్, ఎండోమెంట్స్,
ఆంధ్రప్రదేశ్ శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం, కశింకోట-531031
శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు గారు (రాంబాబు)
ఫోన్: 08924-220595
సెల్: 9392835999, 9440733899
(విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమములకు సంప్రదించండి)

PROGRAMME KN30
NICE NEED
Narayana For IIT - JEE & Competitive Exams
Narayana For Essential Education Development
24x7 అందుబాటులో గల మేనేజ్‌మెంట్ స్థాయిపర్యవేక్షణలో
Separate HOSTEL for Boys & Girls
K NARAYANA
HIGH SCHOOL II GURUKULAM II FOUNDATIONS
SURYA NAGAR, KUNTIKOTA, MANDASA
SRIKAKULAM - 532242
Cell : 8184818940, 8106163780

Myra DIAMOND DREAMS
Finely crafted Diamond Jewellery below 2 lakhs

Diamond rings from ₹ 10000
Studs from ₹ 30000
Pendants & chain from ₹ 50000
VAIBHAV JEWELLERS
Relationships, By Design
Visakhapatnam Ph 0891 6667777 | Gopalapatnam, Ph 91009 82377 | Gajuwaka, Ph 0891 6637779
For more details 91774 03000 Shop online @ www.vaibhavjewellers.com

RAY POWER SOLUTIONS
Sector-5, Opp Sivaji Park North Gate, MVP Colony, Visakhapatnam - 530017
info@raypower.in www.raypower.in
8885134562
CUT YOUR POWER BILL WITH OFF GRID AND ON GRID

ON GRID / OFFGRID
SOLAR FENCING
SOLAR WATER HEATERS
SOLAR LIGHTS

ROOF TOP
SOLAR AC
SOLAR AIR HEATING SYSTEM
FLAT PLATE COLLECTORS

With Best Compliments From

A.Kasi Visweswara Rao, B.E.M.E
Managing Partner
Vice Chairman-BAI AP
AKVR INFRA
ALL WAYS WITH INTEGRITY

U. V. Rama Krishna, M.B.A
Managing Partner
Our Clients
Visakhapatnam POST TRUST
Andhra Pradesh Panchayat Raj & Rural Development Department
APIIC The Future is Here
A.P Roads & Buildings Department
VMRDA
Office Address: 50-20-7/1, 1st Floor, The Royal Park Building, Opp: Brindavan Park, T.P.T.Colony, Seethammadhara, Visakhapatnam-530013
Phone : 0891-2567340, Email: akvrinfra@yahoo.com

A to Z PACKERS & MOVERS
EMPANEL IHQ MOD (NAVY) Regd.
NIRAJ KUMAR MISHRA
Managing Director
INDER CHAND SUNIL KUMAR NEELU
Mob : 8464006295
Off : 7093458255
Mob : 8008001297
Off : 7093458254
Mob : 9603313896
Email : atozpakers@gmail.com
Regd Office : D.No. 38-40-28. Main Road, 104 Area, Marripalem Vsp. 530 018
Branch Office : D.No. 59-26-3, Near Hanuman Temple, Malkapuram, Visakhapatnam-53011

వినియోగంలోకి మరుగుదొడ్లు

ఫిర్యాదుకు స్పందించిన జీవీఎంసీ కమిషనర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఏడాది క్రితం నిర్మాణం పూర్తి కూడా నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లు (మరుగుదొడ్లు, మూత్రాలలు)ను తక్షణం వినియోగంలోకి తీసుకురావాలని మండల వినియోగదారుల మండలి కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ ట్విట్టర్ ద్వారా చేసిన ఫిర్యాదుకు జీవీఎంసీ కమిషనర్ స్పందించారు. ఈ మేరకు టాయిలెట్లు తలుపులకు వేసి ఉన్న తాళాలను తక్షణం తొలగించాలని ఆయన ఆదేశించారు. దీంతో జీవీఎంసీ అనకాపల్లి జోన్ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, అధికారుల సందర్శించి బుధవారం టాయిలెట్లు తాళాలు తీసేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణంలోని మెయిన్‌రోడ్డు చినవాలుగురోడ్డ జంక్షన్ జీవీఎంసీ వాణిజ్య సముదాయం (కూరగాయల బజారు)లో టాయిలెట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుకుండడంతో ప్రభుత్వం 2022లో టాయిలెట్లును నిర్మించింది. టాయిలెట్లు భవనం ప్రారంభోత్సవ నెపంతో ఏడాదిగా తాళాలు వేసేసి నిరుపయోగంగా ఉన్న విషయాన్ని వెంకటరమణ ఈ నెల 18న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో జీవీఎంసీ టాయిలెట్లును వినియోగంలోకి తీసుకురావడంతో ప్రయాణికులు, పాదచారులు, వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను జీవీఎంసీ అధికార యంత్రాంగం దృష్టికి ఖర్చు, కాలం వృధా కాకుండా సామాజిక మాధ్యమాల ద్వారా తీసుకెళ్లి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయవచ్చని కాండ్రేగుల వెంకటరమణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టాయిలెట్లు వద్ద మహిళలకు, పురుషులకు అని తెలిసేలా చిహ్నాలతో పేర్లు వ్రాయించాలని ఆయన కోరారు.

సీఎం జగన్‌ను కలిసిన ఎంపీ ఎంవీవీ, జీవీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని తాడేపల్లిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు, ప్రముఖ ఆడిటర్ గన్నమని వెంకటేశ్వరరావు (జీవీ) కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలో గల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొనివెళ్లి పలు అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రితో చర్చించారు, గాజువాక హౌస్ కమిటీ సమస్యను పరిష్కరిస్తూ జీఓ జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈరోజు రోటరీ ఇంటర్నేషనల్ 118 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అనకాపల్లి రోటరీ క్లబ్ గురువారం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింది. రోటరీ క్లబ్లో మాలో మేము స్నేహభావంతో ఉదయం 6:00కి రోటరీ వ్యవస్థాపకులు పాల్ హరిష్ వారికి పూలదండ వేసి మార్నింగ్ వాక్ తో పాటు అన్న వితరణలు ,అలాగే పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ, రోటరీ ఐ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయించడం జరిగినది. సాయంత్రం ఏడు గంటలకు రోటరీ హాల్ లో అనేక సేవా కార్యక్రమంలో భాగంగానే వృత్తులలో నైపుణ్యం పొందిన వారికి రోటరీ క్లబ్ ఒకేషనల్ అవార్డు ఇవ్వడం జరుగుతున్నది. అలాగే ఈరోజు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న విద్యార్థులకు లక్ష రూపాయలు విలువగల స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది.అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పవన్ కుమార్, ప్రెసిడెంట్ సాయినాథ రావు,సెక్రెటరీ రాజేష్ నాయుడు, ప్రోగ్రాం చైర్మన్ కడింశెట్టి సతీష్, ఉప్పల వెంకటరాజు ,డాక్టర్ గంధి శేష్ కుమార్ , పద్మనాభుని ప్రసాద్ గారు, బొగ్గరపు సర్వారావ్ గారు, ఉప్పల రవిరాం జోహార్ పాల్గొన్నారు. .అలాగే జీవీఎంసీ గాంధీనగరం హై స్కూల్ , భీముని గుమ్మం స్కూల్లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు క ఎగ్జామ్ ప్యాడ్, బాల్ పెన్లు జామెంట్రీ బాక్సు పంపిణీ చేశారు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488